నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 21-9-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 43 పేజీలు:6 వెల: రూ.1/-

లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను : నితీష్ కుమార్

పట్నా , సెప్టెంబర్ 20: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తాను యూపీలోని పూల్పూర్ నియోజకవర్గం నుంచి బరిలో ఉంటానని వచ్చిన వార్తలను బిహార్ సీఎం నితీష్ కుమార్ తోసిపుచ్చారు. 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు విపక్షాల ఐక్యతపైనే తాను దృష్టి కేంద్రీకరించానని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ పట్ల తనకు ఆసక్తి లేదని స్పష్టం చేశారు.యూపీలో ఏ స్థానం నుంచి పోటీ చేసినా తాము మద్దతిస్తామని యూపీ మాజీ సీఎం, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్ నితీష్ కుమార్‌కు ఆఫర్ చేసినట్లు ఊహాగానాలు సాగాయి. పూల్పూర్ నుంచి నితీష్ కుమార్ పోటీ చేయాలని ఆ నియోజకవర్గానికి చెందిన జేడీ(యూ) శ్రేణులు నితీష్‌పై ఒత్తిడి తీసుకువచ్చినట్లు సమాచారం. పూల్పూర్ సహా మిర్జాపూర్, అంబేద్కర్ నగర్ నియోజకవర్గాల నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవాలని నితీష్ కుమార్‌కు ఎస్పీ ఆఫర్ చేసినట్టు జేడీ(యూ) జాతీయ అధ్యక్షుడు లాలన్ సింగ్ పేర్కొనడం ఈ ఊహాగానాలకు మరింత బలమిచ్చింది.

అత్యధిక పార్లమెంట్ స్థానాలున్న యూపీలో పైచేయి సాధించడం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విపక్షాల గెలుపునకు కీలకం. ప్రధాని నియోజకవర్గం వారణాసికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న పూల్పూర్ నుంచి నితీష్ కుమార్‌ను పోటీ చేయిస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని విపక్షాలు భావిస్తున్నాయి.

అందరి బంధువు సీఎం కేసీఆర్ : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, సెప్టెంబర్ 20: సీఎం కేసీఆర్ అందరి బంధువు, సబ్బండ వర్గాలకు సాయంగా ఉంటున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. అన్ని కులాలు, మతాలు, వర్గాలు, ప్రజలు, ప్రాంతాలకు అతీతంగా అందరి కోసం పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు, గిరిజన బంధు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాలకుర్తికి చెందిన పలువురు గిరిజన నేతలు, ప్రజాప్రతినిధులు, హైదరాబాద్‌లో మంత్రి దయాకర్‌రావును కలిసి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి దయాకర్‌రావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగానే త్వరలోనే గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు, గిరిజన బంధువు పథకం అమలవుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ మాట తప్పరని, మడమ తిప్పరన్నారు. సీఎంలాంటి వ్యక్తి మరొకరు దొరకని, ఆయనకు అండగా ఉండాలన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ల కోసం ఆరేళ్ల కిందనే అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం ఆ బిల్లుని కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. కొద్ది రోజుల కిందటే ఆ బిల్లే తమ వద్దకు రాలేదని బుకాయించారని, చివరకు వచ్చిందని చెప్పారని, ఈ పరిస్థితుల్లో కేంద్రం ఉంటే ఎలా? అని ప్రశ్నించారు.

కంద్రం కాదన్నా.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే దళితబంధు లాగే గిరిజన బంధు పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించారని, ఆయనకు అందరు కృతజ్ఞతలు తెలుపుతూ అండగా ఉండాలని సూచించారు. దేశంలో ఇలాంటి సీఎంలు లేరని, ప్రజలందరి కోసం ఆలోచిస్తున్న ఆయనకు.. ధన్యవాదాలు తెలుపాలన్నారు. సందర్భం వచ్చిన సందర్భంలో అండగా నిలువాలని గిరిజన నేతలు, ప్రజాప్రతినిధులకు మంత్రి సూచించారు.

స్కూల్‌పై ఆర్మీ హెలికాప్టర్ ఫైరింగ్.. ఏడుగురు చిన్నారులు మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: మయన్మార్‌లో జుంటా సైన్యం జరిపిన కాల్పుల్లో ఏడు మంది చిన్నారులు మృతి చెందారు. మరో 17 మంది గాయపడ్డారు. ఓ స్కూల్ బిల్డింగ్‌లో రెబల్స్ తలదాచుకున్నట్లు భావించిన సైన్యం తమ హెలికాప్టర్లతో ఆ బిల్డింగ్‌పై కాల్పులు జరిపింది. దీంతో ఆ స్కూల్‌లో ఉన్న ఏడు మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. గత ఏడాది మయన్మార్‌లో ఆర్మీ స్థానిక ప్రభుత్వాన్ని హస్తగతం చేసుకున్న విషయం తెలిసిందే.

హెలికాప్టర్లు జరిపిన కాల్పుల వల్ల కొందరు పిల్లలు అక్కడిక్కడే ప్రాణాలు విడిచారు. మృతదేహాలను ఆర్మీ తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు. స్కూల్ బిల్డింగ్‌కు బుల్లెట్ రంధ్రాలు పడ్డాయి. కొన్ని చోట్ల రక్తపు మరకలు ఉన్నాయి. ఓ బౌద్ధ ఆశ్రమంలో రెబల్ గ్రూపు అయిన కాచిన్ ఇండిపెండెన్స్ ఆర్మీతో పాటు పీపుల్స్ డిఫెన్స్ ఫోర్స్ ఆశ్రయం పొందుతున్నట్లు తెలిసింది. ఆకస్మిక తనిఖీ చేపట్టిన భద్రతా దళాలు ఆ స్కూల్ బిల్డింగ్‌పై దాడి చేశాయి. హెలికాప్టర్ కాల్పుల్లో కొందరు గ్రామస్థులు కూడా చనిపోయినట్లు తెలుస్తోంది.

టీనేజ్ జంట ఉసురుతీసిన ప్రేమ వ్యవహారం

లక్నో, సెప్టెంబర్ 20: యూపీలో దారుణ ఘటన వెలుగుచూసింది. సహజీవనం సాగిస్తున్న టీనేజ్ జంట బలవన్మరణానికి పాల్పడింది. సంత్ కబీర్ నగర్ జిల్లాలోని రాంపూర్ గ్రామంలో చెట్టుకు వేలాడుతూ టీనేజర్లు విగతజీవులుగా కనిపించడం కలకలం రేపింది. మృతులను గోరఖ్‌పూర్ జిల్లాకు చెందిన అన్ను గౌడ్ (17), రాంపూర్ గ్రామానికి చెందిన ఆంచల్ (14)గా గుర్తించామని పోలీసులు మంగళవారం తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని ఖలీలాబాద్ డీఎస్పీ అన్నుమన్ మిశ్రా తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటివరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదని పోలీసులు చెప్పారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.

వీఆర్‌ఏల సమస్యకు పరిష్కారం చూపుతాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 20: రాష్ట్రంలో గత కొద్ది రోజుల నుంచి ఆందోళన నిర్వహిస్తున్న వీఆర్‌ఏలతో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీల అమలుకు సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో ఉన్నారని స్పష్టం చేశారు. త్వరలోనే వీఆర్‌ఏల సమస్యకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ప్రభుత్వం, వీఆర్‌ఏలు వేర్వేరు కాదని పేర్కొన్నారు. వీఆర్‌ఏలో ఆందోళనలు విరమించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

తమ సమస్యల పరిష్కారంపై చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి కేటీఆర్‌కు వీఆర్‌ఏ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని మంత్రిని కోరామని వారు పేర్కొన్నారు. వీఆర్‌ఏల సమస్య 25 వేల కుటుంబాలతో ముడిపడి ఉందని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, సెప్టెంబర్ 20: జిల్లాలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. 'మన ఊరు మన బడి' కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు.

తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఇంగ్లీష్ తెలుగు భాషల్లో ముద్రించిన పాఠ్యపుస్తకాలు బాగున్నాయని

ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రికి తెలిపారు. మధ్యాహ్నం భోజనం వండుతున్న విధానాన్ని ఆమె పరిశీలించారు.

శుభ్రమైన వాతావరణంలో వంట చేసి విద్యార్థులకు వడ్డించాలని మంత్రి సిబ్బందిని ఆదేశించారు.

పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ 'మన ఊరు మన బడి' కార్యక్రమాన్ని రూ.7 వేల కోట్లతో ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

నేడు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయని మంత్రి పేర్కొన్నారు.

పట్టణాల తరహాలో పల్లెల అభివృద్ధి : మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 20: పట్టణాల తరహాలో ప్రతి పల్లెను అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ రూరల్ మండలం చౌదరిగూడ పంచాయతీ విజయపురి కాలనీలో మల్టీఫర్పస్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంగళవారం రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు.

మంజూరు పత్రాన్ని సర్పంచ్ బైరు రమాదేవి రాములు గౌడ్‌కు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లు నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల వైపు దృష్టి సారిస్తున్నారని ఆయన తెలిపారు.

ఓయూ కాలనీ ముస్లింలకు ఖబ్రస్థాన్..

చౌదరిగూడ పంచాయతీ పరిధి ఓయూ కాలనీలోని ముస్లిం సోదరులకు ఖబ్రస్థాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. సర్వే నెంబర్ 808 లోని 1.25 ఎకరాల భూమిని ఖబ్రస్థాన్ కోసం కేటాయించాలన్నారు.

కార్యక్రమంలో విజయపురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఓయూ కాలనీ అధ్యక్షుడు రషీద్, నాయకులు రామకృష్ణ, షరీఫ్, విఘ్నేష్ గౌడ్, రాము గౌడ్ పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో అటవీ సంపదను సంరక్షించాలి : మంత్రి సత్యవతి

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లాలో అటవీ సంపదను సంరక్షించాలి. అటవీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పోడు రైతు అర్హులకు పట్టాలు అందించి, హక్కు కల్పించేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సత్వర చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్‌లో పోడు వ్యవసాయ భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కువ అడవులు ఉన్న జిల్లా ములుగు అని తాడ్వాయి మండలం లింగాల, బందాల గ్రామాలలో పోడు భూముల సమస్య ఎక్కువ ఉన్నాయన్నారు.

పోడు భూముల పట్టాల సమస్య పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ననుసరించి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. విడుదల చేసిందని, ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

అరుహులైన ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలు అందించి, హక్కు కల్పించేందుకు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, డీఎఫ్ఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో కోవిడ్-19 మహమ్మారి అంతమైంది: జో బైడెన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: అమెరికాలో కోవిడ్-19 మహమ్మారి దశ అంతమైనట్లు జో బైడెన్ అన్నారు. ఆ దేశంలో కోవిడ్ వల్ల మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నా.. అధ్యక్షుడు బైడెన్ మాత్రం ఈ ప్రకటన చేశారు. కొన్ని సమస్యలు ఉన్నా.. పరిస్థితి మాత్రం మెరుగవుతోందని ఆయన అన్నారు. అయితే ప్రస్తుతం ప్రతి రోజు అమెరికాలో కోవిడ్ వల్ల సగటున 400 మంది మరణిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కరోనా మహమ్మారి చివరి దశకు చేరుకున్నట్లు ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రకటించిన విషయం తెలిసిందే.

సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో బైడెన్ మాట్లాడుతూ.. వైరస్ నియంత్రణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రస్తుతం ప్రజలెవ్వరూ మాస్కులు ధరించడం లేదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి స్థితిలో ఉన్నట్లు చెప్పారు. పరిస్థితి మారుతున్నట్లు ఆయన వెల్లడించారు. అమెరికాలో ఇప్పటి వరకు కరోనా వల్ల సుమారు 10 లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి సబితారెడ్డి..

రంగారెడ్డి, సెప్టెంబర్ 20: కందుకూరు మండలంలో ఒకే రోజు ఆరు లక్షల చేప పిల్లల పంపిణీకి మంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. కందుకూరు, రాచాలూరు, తిమ్మాపూర్ గ్రామాల్లోని చెరువుల్లో ఆరు లక్షల చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని కందుకూరులోని సోమదేవుని చెరువులో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ? ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులవృత్తుల వారికి పెద్ద పీట వేస్తూ ఆర్థికంగా ఎదగటానికి ఇలాంటి పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచనల మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ కాకతీయతో చెరువుల్లో పూడికతీత తీయటంతో అవి జలకళ సంతరించుకున్నాయన్నారు.

గతంలో చేపల కోసం ఆంధ్ర మీద ఆధారపడే వాళ్ళం? కానీ నేడు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంతో రాష్ట్రంలో మృత్స సంపద పెరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరం 26,778 నీటి వనరుల్లో రూ.68ల వ్యయంతో 88.53 కోట్ల చేప పిల్లలను వదులుతున్నామన్నారు. రంగారెడ్డి జిల్లాలో కోటి 60 లక్షల చేప పిల్లలు నీటి వనరుల్లో వదిలే కార్యక్రమం చేపడుతున్నానన్నారు. చేపల మార్కెటింగ్ కు ఔట్ లెట్లు, ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్ వాహనాలు అందిస్తున్న ప్రభుత్వమన్నారు. ఈ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేస్తున్నట్లు, సరఫరదారులు తీసుకొచ్చిన చేప పిల్లలను నిశితంగా పరిశీలించి సైజ్, నాణ్యత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్న చేప పిల్లలను మాత్రమే విడుదల చేయాలని, నిబంధనల ప్రకారం లేని చేప పిల్లలను తిరస్కరించాలన్నారు.

అర్హులందరికి దళితబంధు : మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్, సెప్టెంబర్ 20: దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికి ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. దళిత బంధుపథకం అమలుపై సంబంధిత శాఖ అధికారులతో మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సీఎం కేసీఆర్ సూచనలను పరిగణలోకి తీసుకొని ఒక్కో నిరుపేద దళితకుటుంబానికి రూ. 10 లక్షల అర్థిక సాయాన్ని అందచేస్తున్నట్లు వివరించారు.

ఆర్థికసాయం పొందిన లబ్ధిదారులు వారికి నచ్చిన యూనిట్లు స్థాపించుకొని ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే 3500లకు మించి అప్లికేషన్లు వచ్చాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం యూనిట్లు గ్రౌండింగ్ పూర్తి అయ్యిందన్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు యూనిట్లు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. పైరవీలకు తావు లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరిని గుర్తించి యూనిట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు సూచించిన లబ్ధిదారులకు కూడా దళితబంధు పథకం వర్తింప చేస్తున్నట్లు మంత్రి కొప్పుల చెప్పారు. అక్కడక్కడ దళితబంధు పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ కావడం లేదంటూ వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నరీతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారులు నచ్చిన వ్యాపారం చేసుకునే సౌకర్యం కల్పిస్తుందని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ఈనెల 27న ఖమ్మం జిల్లా చింతకానిలో దళితబంధు పథకం అమలు తీరును స్వయంగా పరిశీలించనున్నట్లు మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఎస్సీ కార్పోరేషన్ ఎండీ కరుణాకర్ పాల్గొన్నారు.

సీపీగెట్ -2022 ఫలితాలు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 20: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ వంటి తదితర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఓయూ వీసీ ప్రొఫెసర్ డీ రవీందర్ ఈ ఫలితాలను విడుదల చేశారు.పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలో 94.39 శాతం ఉత్తీర్ణత సాధించారు. పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్షకు 67,117 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 57,262 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 54,050 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత సా

చరిత్రలో నేటినిజం

కం॥ ఉపదించుచు, ఉగ్గించుచు
కారపు లడ్డూలు బూరె కమ్మని రుచులన్
'రమణు' పేరటి పేరటి లను
ధారా పాఠము గ నూనగి - ధన్యుం డంట్రోన్ !

(సెప్టెంబర్ 21 శ్రీ రమణ పుట్టిన రోజు...) –రాధశ్రీ

సెల్:9494481210

వృద్ధులకు శాపంగా మారుతున్న అల్జీమర్స్ వ్యాధి

(21 సెప్టెంబర్ 'ప్రపంచ అల్జీమర్స్ దినం' సందర్భంగా)

నాడీమండల సంబంధ రుగ్మత (న్యూరొలాజికల్ డిజార్డర్) మూలంగా మెదడు సంకోచం, మెదడు కణాలు నశించడంతో జ్ఞాపకశక్తిని కోల్పోవడం, ప్రవర్తనలో తేడాలు, ఆలోచనలో విపరీత ధోరణిలు, సామాజిక నైపుణ్యాల్లో వ్యత్యాసాలతో స్వతంత్రంగా జీవనం గడపలేని ప్రమాదకర అల్జీమర్స్ (డెమెన్షియా) రుగ్మత కలుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్ల ప్రజలు డెమెన్షియాతో బాధ పడుతున్నారని, ఇందులో 70 శాతం వరకు అల్జిమర్స్ రోగులు ఉండవచ్చని అంచనా వేశారు. ఒక్క అమెరికాలోనే 5.8 మిలియన్ల అల్జిమర్స్ వ్యాధిగ్రస్థులు ఉన్నారని, వీరిలో 80 శాతం 75 ఏండ్లు దాటిన వృద్ధులే ఉన్నారని తేలింది. 85 ఏండ్లు దాటిన వృద్ధుల్లో 33 శాతం మందికి అల్జీమర్స్ వ్యాధి కనిపిస్తుంది. సరైన శాశ్వత చికిత్స లేకపోయినా, వైద్యంతో కొంత ఆలస్యంగానైనా ఉపశమనం లభించి, తమ పనులను తామే చేసుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. అల్జీమర్స్ వ్యాధి ముదిరితే మెదడు కుచించుకొని పోవడం, డీహైడ్రేషన్, ఇన్‌ఫెక్షన్ కలిగిగి చివరకు మరణం కూడా జరుగవచ్చు.

వ్యాధి లక్షణాలు:

తాజా సంఘటనలు కూడా మరిచి పోవడం, జ్ఞాపక శక్తిని క్రమంగా కోల్పోవడం, విపరీత ప్రవర్తనలు, స్వతంత్రంగా పనులు చేసుకోలేకపోవడం, దినచర్యను మరిచి పోవడం, మాట్లాడడం/వ్రాయడంలో సమస్యలు, ఇంట్లో వస్తువుల్ని వెతకలేకపోవడం, మనుషుల్ని గుర్తించలేకపోవడం, నిర్ణయాలు తీసుకునే స్థితిని కోల్పోవడం, మానసిక అస్థిరత్వం, సమూహాలకు దూరంగా జరగడం, నిద్ర అలవాటు మారడం, చికాకు పడడం, ఆవేశ పడడం, మానసిక ఒత్తిడిలో ఉండడం, మెదడు క్రియాశీలత క్షీణించడం, మతి మెరుపు ముదరడం లాంటివి అల్జీమర్స్ వ్యాధి లక్షణాలుగా పేర్కొనబడ్డాయి. అతి ప్రమాదకర అల్జిమర్స్ వ్యాధి వయోవృద్ధుల్లో అధికంగా కలుగుతుంది. ట్రాఫిక్ రణగొణ ధ్వనుల వల్ల కూడా ఈ వ్యాధి కలుగవచ్చు. జ్ఞాపకశక్తి కోల్పోవడం, తీవ్ర చిత్త వైకల్యం, దిన చర్య నిర్వహణలో ఇతరుల సహాయం అవసరం కావడం లాంటి లక్షణాలు అల్జీమర్స్ వ్యాధికి లక్షణాలు అవుతాయి.

అవగాహనతో ఉపశమనం:

ఇలాంటి ప్రమాదకర వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన, వ్యాధి లక్షణాలు, వైద్య సదుపాయాలు, వ్యాధిగ్రస్థుల పట్ల సహానుభూతి ప్రదర్శనలు లాంటి అంశాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో ప్రతి ఏట 21 సెప్టెంబర్‌న 'ప్రపంచ అల్జిమర్స్ దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించినప్పటికీ మానసికంగా జ్ఞాపకశక్తిని కోల్పోవడం కనబడుతుంది. 'బ్లడ్-టు-బ్రెయిన్ పాత్‌వే' కారణంగా అల్జీమర్స్ వ్యాధి కలుగుతుందని ఇటీవల కనుగొన్నారు. కొన్ని ప్రత్యేక పోషకాహార పదార్థాలు (కూరగాయలు, చిక్కుడు, చేపలు, ఆలివ్ ఆయిల్, హోల్ గ్రేయిన్స్ సాంటివి) తీసుకోవడం వల్ల మెదడు క్షీణత తగ్గుతూ, అల్జీమర్స్ వ్యాధి కొంత వరకు నిరోధించబడుతుంది. కోవిడ్-19 వ్యాధితో అల్జీమర్స్ వ్యాధి పెరిగిందని కూడా తేలింది. సాధారణ ప్రజానీకం అల్జిమర్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, వ్యాధిగ్రస్థులను సహానుభూతితో చూసుకోవడం, రోగ లక్షణాలను/చికిత్స మార్గాలను తెలుసుకోవడం, రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం లాంటి జ్ఞానంతో డెమెన్షియాను దూరం చేద్దాం, వృద్ధులను పూలలో పెట్టి చూసుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు.. సీఎం జగన్

అమరావతి, సెప్టెంబర్ 20: ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తయారు చేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో నాడు-నేడు పై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ? చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పాఠశాలలను గాలికొదిలేశారన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం అలా గాలికొదిలేశారో ప్రశ్నించాల్సిన అవసరముందన్నారు. చంద్రబాబు సొంత ఊరు నారావారిపల్లెలో కూడా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు నియోజకవర్గం కుప్పంలోనూ స్కూళ్లను పట్టించుకోలేదన్నారు. ఆడబిడ్డలకు కూడా టాయిలెట్లు లేని పరిస్థితి ఉండేదన్నారు. ఉన్నత విద్యను హక్కుగా మార్చామన్నారు.

భారత్ జోడో యాత్ర బాధ్యత నాకు అప్పగించారు : ఉత్తమ్ కుమార్ రెడ్డి

అమరావతి, సెప్టెంబర్ 20: కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం విధితమే. అయితే భారత్ జోడో యాత్రను సమన్వయం చేసే బాధ్యత తనకు అప్పగించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రాహుల్ యాత్రను తానే పర్యవేక్షిస్తానని, ఆ విషయం గురించి మాట్లాడానికే ఏపీ నాయకులతో మాట్లాడటానికి విజయవాడ వచ్చానని పేర్కొన్నారు. అభివృద్ధి ఫలాలు దేశంలో అందరికీ అందాలని రాహుల్ గాంధీ యాత్ర మొదలు పెట్టారన్నారు. ఏపీలో కూడా అందరూ కలిసి ఈ యాత్రను విజయవంతం చేసేలా కలిసి రావాలన్నారు. చిన్న చిన్న అభ్యంతరాలు ఉన్నా అందరూ సర్దుకుని పనిచేయాలన్నారు. సమన్వయ లోపం ఉంటే వెంటనే నా దృష్టి కి తీసుకురండి అని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

గ్రామాలలో ప్రయోగాత్మకంగా జాతీయ స్థాయిలో సర్వే

మెదక్, సెప్టెంబర్ 20 : నేటినిజం ప్రతినిధి):ప్రజల ఆర్థిక అవసరాలు, జీవన శైలి, ఆదాయ వ్యయాలపై జాతీయ స్థాయిలో సర్వే జరుగుతోందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి చిన కొట్యా నాయక్ తెలిపారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఈ సర్వేను జిల్లాలోని మెదక్, తూప్రాన్, కొల్చారం, చేగుంట, వెల్దుర్తి, పాపన్నపేట, చిన్న శంకరంపేట, కౌడిపల్లి గ్రామాలలో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా మంగళవారం మెదక్ పట్టణంలోని ఫతేనగర్ లో ఇంటింటికి వెళ్లి ప్రజల ఆదాయం, ఖర్చులు, ఆరోగ్యం, సంక్షేమం, ఆయుశ్మాన్ , ఆరోగ్యశ్రీ, త్రాగునీటి వసతి, నిత్యావసరాలపై ఖర్చులు, తదితర అంశాలపై సమాచారం సేకరించామని అన్నారు. ఇట్టి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఆన్ లైన్ లో పొందుపరుస్తామని ఆయన తెలిపారు. కాబట్టి ప్రణాళిక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేకు వచ్చినప్పుడు అడిగిన సమాచారమందించి సహకరించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గణాంకాధికారి సుధ, ఉప గణాంకాధికారులు వెంకటేష్, పద్మజ, మండల ప్రణాళిక గణాంకాధికారులు పాల్గొన్నారు.



కైరోలో ఈజిప్టు రక్షణ మంత్రి జనరల్ మహమ్మద్ జాకీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: కైరో లో 2022 సెప్టెంబర్ 19న ఈజిప్టు రక్షణ మంత్రి జనరల్ మహమ్మద్ జాకీ తో భారత రక్షణ శాఖ మంత్రి శ్రీ రాజనాథ్ సింగ్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ద్వైపాక్షిక చర్చల ప్రారంభానికి ముందు కైరోలోని రక్షణ మంత్రిత్వ శాఖలో శ్రీ రాజనాథ్ సింగ్ గౌరవ వందనం స్వీకరించారు.ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశంపై రక్షణ శాఖ మంత్రులు చర్చలు జరిపారు. సంయుక్త విన్యాసాలు నిర్వహించడం, చొరబాట్లను అరికట్టేందుకు శిక్షణ కోసం సైనిక సిబ్బంది మార్పిడి అంశం కూడా చర్చకు వచ్చింది.

నిర్దిష్ట కాలపరిమితితో భారతదేశం, ఈజిప్టు రక్షణ రంగ పరిశ్రమల మధ్య సహకారం కుదుర్చుకోవడానికి గల అవకాశాలను గుర్తించాలని రెండు దేశాల మంత్రులు అంగీకరించారు. ప్రాంతీయ భద్రతపై అభిప్రాయాలను మంత్రులు పంచుకున్నారు. ప్రపంచంలో శాంతి,స్థిరత్వం స్థాపనకు భారతదేశం మరియు ఈజిప్ట్ అందిస్తున్న సహకారాన్ని మంత్రులు గుర్తు చేసుకున్నారు. కోవిడ్ -19 మహమ్మారి ప్రభావం ఉన్నప్పటికీ గత ఏడాదిలో రెండు దేశాల మధ్య జరిగిన రక్షణ రంగ కార్యక్రమాలు, మార్పిడిపై ఇరుపక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి.

ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసి తో శ్రీ రాజనాథ్ సింగ్ జరిపిన చర్చల నేపథ్యంలో భద్రత మరియు రక్షణ అంశాలను మెరుగుపరిచేందుకు ద్వైపాక్షిక సహకారంపై దృష్టి సారించడానికి మంత్రులిద్దరూ అంగీకరించారు. రక్షణ రంగంలో సహకారం పై ఇద్దరు రక్షణ మంత్రులు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం శ్రీ రాజనాథ్ సింగ్ ఈజిప్టు పర్యటనలో కీలక అంశం. పరస్పర ఆసక్తి ఉన్న అన్ని రంగాల్లో రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించడానికి ఈ ఒప్పందం సహకరిస్తుంది.

అక్టోబర్ 18-22, 2022 మధ్య గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 12 వ డిఫెక్స్‌పోలో భాగంగా జరగనున్న ఇండియా-ఆఫ్రికా డిఫెన్స్ డైలాగ్ మరియు మాఖీ డిఫెన్స్ మినిస్టర్స్ కాన్క్లేవ్‌కి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ తన ఈజిప్షియన్ కౌంటర్‌ను కూడా ఆహ్వానించారు.

ఈజిప్టు పర్యటనలో భాగంగా శ్రీ రాజనాథ్ సింగ్ కైరోలోని దివంగత ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ ఎల్-సాదత్ విగ్రహానికి సైనికుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించారు.

ప్రధాన స్రవంతి మీడియాకు అతిపెద్ద ముప్పు ప్రధాన మీడియా ఛానెల్: శ్రీ అనురాగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ ఈరోజు ఆసియా-పసిఫిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ బ్రాడ్‌కాస్టింగ్ డెవలప్‌మెంట్ (ంఎఃఆ) 47వ వార్షిక సమావేశం మరియు 20వ సభలను కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్ మురుగన్ సమాచార మరియు ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర మరియు డైరెక్టర్, ఏ ఐ బీ డీ శ్రీమతి ఫిలోమినా జ్ఞానప్రగసం సమక్షంలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రధాన స్రవంతి మీడియాకు అతిపెద్ద ముప్పు కొత్త యుగం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి కాదని, ప్రధాన స్రవంతి మీడియా ఛానెల్ లే అని అన్నారు. వాస్తవాలను తెలపడం , సత్యాలను చూపించడం, అన్ని పక్షాలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికి వేదికను అందించడమే నిజమైన జర్నలిజం అని ఆయన అన్నారు.

విభజన వాదం, తప్పుడు కథనాలను వ్యాప్తి చేసే అతిథులను ఆహ్వానించడం మరియు వారి ఊపిరితిత్తులు పగిలేట్లు కేకలు వేయడం ఛానెల్ విశ్వసనీయతను దెబ్బతీస్తుందని మంత్రి వ్యాఖ్యానించారు. "అతిథి, స్వరం మరియు దృశ్యాలకు సంబంధించి మీ నిర్ణయాలు, విశ్వసనీయమైన మరియు పారదర్శకమైన వార్తలు ప్రేక్షకుల దృష్టిలో మీ ఛానల్ విశ్వసనీయతను నిర్వచిస్తాయి. మీ కార్యక్రమాన్ని చూడటానికి వీక్షకుడు ఒక్క నిమిషం ఆగిపోవచ్చు, కానీ మీ యాంకర్‌ను, మీ ఛానెల్నూ లేదా మీ బ్రాండ్‌ను ఎప్పటికీ విశ్వసించరు" అని ఆయన అన్నారు.

కథనాన్ని సౌండ్‌బైట్‌ల ద్వారా నిర్వచించ చూడవద్దని, అతిథులు మరియు ఛానెల్ యొక్క స్థాయి ని పెంచే విధంగా మీరే నిబంధనలను రూపొందించకోండి మీరే పునర్నిర్వచించండి అని మంత్రి ఈ సందర్భంగా హాజరైన ప్రసారదారులకు ఉద్బోధించారు.

ప్రేక్షకులకు ఉత్తేజకరమైన ప్రశ్నలను సంధిస్తూ "యువ ప్రేక్షకులు టీవీ వార్తల కార్యక్రమాలను మార్చుతున్నారా లేదా పోటీలో ముందుండడానికి మీరు వార్తలలో నిస్పాక్షికతని మరియు చర్చా కార్యక్రమాలలో వివేచనను తిరిగి తీసుకురాబోతున్నారా? " అని మంత్రి అడిగారు

కోవిడ్ మహమ్మారి సమయంలో సభ్య దేశాలను ఆన్‌లైన్‌లో సంధానం చేసి, మహమ్మారి ప్రభావాన్ని ఎలా తగ్గించవచ్చనే దానిపై మీడియా స్థిరమైన ప్రయత్నాలను కొనసాగించినందుకు శ్రీ అనురాగ్ ఠాకూర్ ఏ ఐ బీ డీ నాయకత్వాన్ని అభినందించారు. "వైద్య రంగంలో తాజా పరిణామాలు, కోవిడ్ యోధులపై సానుకూల కథనాలు మరియు ముఖ్యంగా మహమ్మారి కంటే వేగంగా వ్యాప్తి చెందుతున్న నకిలీ వార్తలను ఎదుర్కోవడంలో సభ్య దేశాలు చాలా ప్రయోజనం పొందాయి" అని ఆయన పేర్కొన్నారు. ఏ ఐ బీ డీ డైరెక్టర్ శ్రీమతి ఫిలోమినా, ఏ ఐ బీ డీ జనరల్ కాన్ఫరెన్స్ ప్రెసిడెంట్, శ్రీ మయాంక్ అగర్వాల్ ఆసియా పసిఫిక్ ప్రాంతంలో కోవిడ్ మహమ్మారిపై బలమైన మీడియా ప్రతిస్పందనను చైతన్యాన్ని నిర్మించడంలో కలిసి పనిచేసిన సభ్య దేశాలను శ్రీ ఠాకూర్ అభినందించారు.

' మహమ్మారి అనంతర యుగంలో ప్రసార రంగానికి బలమైన భవిష్యత్తును నిర్మించడం' అనే సమావేశ లక్ష్యం పై మంత్రి మాట్లాడుతూ, "ప్రసార మాధ్యమం ఎల్లప్పుడూ జర్నలిజం యొక్క ప్రధాన స్రవంతిలో ఉన్నప్పటికీ, కోవిడ్-19 యుగం దాని నిర్మాణాన్ని మరింత వ్యూహాత్మక మార్గం లో రూపొందించింది. కోవిడ్ మహమ్మారి కి సంబంధించిన సరైన మరియు సమయానుకూల సమాచారం కోట్లాది మంది జీవితాలను ఎలా సంరక్షించగలదో నేర్పింది. ఈ క్లిష్ట దశలో ప్రపంచాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చింది మరియు ఏకైక వసుదైక కుటుంబం న్పార్తిని బలోపేతం చేసింది మీడియా. "మహమ్మారి సమయంలో భారతీయ మీడియా పాత్రను విజయగాథగా ప్రదర్శిస్తూ, కోవిడ్-19 అవగాహన సమాచారం, సందేశాలు, ముఖ్యమైన ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు వైద్యులతో ఉచిత ఆన్‌లైన్ సంప్రదింపులు దేశంలోని నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరికీ చేరేలా మీడియా తన దైన పాత్ర పోషించింది.

మంచి నాణ్యమైన వార్తా కార్యక్రమాల ఆదానప్రదానాల విషయంలో సహకారాన్ని నిర్మించుకోవాలని శ్రీ ఠాకూర్ సభ్య దేశాలను ప్రోత్సహించారు. అటువంటి కార్యక్రమ మార్పిడి సహకారం ద్వారా ప్రపంచ సంస్కృతులను ఏకతాటిపైకి తీసుకు వస్తుంది. దేశాల మధ్య ఇటువంటి మీడియా భాగస్వామ్యాలు బలమైన సామాజిక బంధాలను నిర్మించడంలో సహాయపడతాయని ఆయన అన్నారు.

ముగింపులో, సాధికారతకు సమర్థవంతమైన సాధనంగా ప్రజల అవగాహనలను మరియు దృక్పథాలను రూపొందించడంలో మీడియా దాని అన్ని రూపాల్లో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని మంత్రి నొక్కిచెప్పారు. " "జర్నలిస్టులు మరియు ప్రసార మిత్రులు మరింత ఉత్సాహవంతంగా సానుకూలంగా పనిచేయడానికి వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడం అత్యవసరం" అని ఆయన చెప్పారు.

ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు ఏ ఐ బీ డీ ప్రెసిడెంట్ శ్రీ మయాంక్ అగర్వాల్ తన ప్రసంగంలో, ఏ ఐ బీ డీ లాక్డౌన్ల సమయంలో కూడా శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను కొనసాగించింది. గత ఏడాదిలోనే 34 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. సంప్రదాయంతో పాటు వాతావరణ మార్పు, హరిత సాంకేతికతలు, స్థిరమైన అభివృద్ధి, వేగవంతమైన రిపోర్టింగ్, పిల్లలకు కార్యక్రమాలు మొదలైన వాటిపై దృష్టి సారించారు.

బ్రాడ్‌కాస్టింగ్ రంగం లో ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో సైబర్ సెక్యూరిటీ జర్నలిజంలో జర్నలిస్టులకు శిక్షణ తప్పనిసరి అని అగర్వాల్ చెప్పారు. ఏ ఐ బీ డీ తన శిక్షణా కార్యక్రమాలలో భాగంగా దీనిని చేపట్టడానికి తొలి ప్రాధాన్యత ఇస్తుందని అని ఆయన తెలిపారు.

శ్రీమతి జ్ఞానప్రగాసం మాట్లాడుతూ, కంటెంట్ మీడియా భవిష్యత్తును నిర్దేశిస్తుందని, కంటెంట్ భాగస్వామ్యంతో ఎలా నిర్మించబడి డబ్బు ఆర్జించబడుతుందో అదే ప్రసార రంగ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. హాజరైన వివిధ సంస్థల ప్రతినిధులందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో, కేంద్ర మంత్రి శ్రీ అనురాగ్ ఠాకూర్ అధ్యక్షతన 2021 మరియు 2022 లకు అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. రేడియో టెలివిజన్ బ్రూనైకి 2021కి ప్రశంసా పురస్కారం లభించింది. 2022కి సంబంధించిన ప్రశంసా పురస్కారాన్ని ఆర్థిక, పౌర సేవ, కమ్యూనికేషన్స్, గృనిర్మాణానికి మరియు సామాజిక అభివృద్ధి, రిపబ్లిక్ ఆఫ్ ఫిజీ మరియు ఫిజీ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ మంత్రిత్వ శాఖలు పంచుకున్నాయి.

2021కి లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు కంబోడియాలోని ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ మంత్రి ఖియు ఖాన్‌హరిత్‌కి ఇవ్వబడింది. 2022 జీవితకాల సాఫల్య పురస్కారం సీ ఈ ఓ, పి బీ మరియు ఏ ఐ బీ డీ అధ్యక్షుడు. శ్రీ మయాంక్ అగర్వాల్ ప్రదానం చేశారు

భారతదేశంలోని వివిధ విదేశీ మిషన్ల అధిపతులు, ఏ ఐ బీ డీ సభ్య దేశాల నుండి ప్రతినిధులు, ప్రసార భారతి నుండి అధికారులు మరియు భారత ప్రభుత్వ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆసియా-పసిఫిక్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్రాడ్‌కాస్టింగ్ డెవలప్‌మెంట్ (ఏ ఐ బీ డీ) యునెస్కో (జఔఇూఆ) ఆధ్వర్యంలో 1977లో స్థాపించబడింది. ఇది ఎలక్ట్రానిక్ మీడియా అభివృద్ధి రంగంలో యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ఆసియా అండ్ పసిఫిక్ దేశాలకు సేవలందిస్తున్న ఒక ప్రత్యేకమైన ప్రాంతీయ అంతర్-ప్రభుత్వ సంస్థ. ఇది మలేషియా ప్రభుత్వంచే నిర్వహించబడుతుంది అలాగే సచివాలయం కౌలాలంపూర్‌లో ఉంది.

ఏ ఐ బీ డీ లో ప్రస్తుతం 43 సంస్థలు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 పూర్తి సభ్యులు (దేశాలు), మరియు 50 అనుబంధ సభ్యులు (సంస్థలు) మొత్తం 93 మంది సభ్యత్వంతో 46 దేశాలు మరియు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు మరియు ఆసియా, పసిఫిక్, యూరప్, ఆఫ్రికా, అరబ్ రాష్ట్రాలు మరియు 50 మంది భాగస్వాములు ఉన్నారు.

ఏ ఐ బీ డీ జనరల్ కాన్ఫరెన్స్ (ఉఅ) మరియు దాని అనుబంధ సమావేశాలు సంస్థ యొక్క వార్షిక అధికారిక సమావేశం. జనరల్ కాన్ఫరెన్స్ సభ్య దేశాలు, అనుబంధ సంస్థలు, భాగస్వాములు, పరిశీలకులు మరియు ప్రముఖ ప్రసారకర్తలకు ఆహ్వానం ద్వారా మాత్రమే హాజయ్యేందుకు అవకాశముంది. సభ్య దేశాలు, అనుబంధ సంస్థలు మరియు భాగస్వాములు ఏ ఐ బీ డీ గత సంవత్సరంలో అమలు చేసిన కార్యకలాపాలు మరియు ప్రాజెక్ట్‌ల నంఖ్యను సమీక్షించడానికి మరియు భవిష్యత్తు ప్రాజెక్ట్‌లను పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. సభ్య దేశాల అభివృద్ధి అవసరాలపై కూడా చర్చిస్తారు.

సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖకు ఏ ఐ బీ డీ లో పూర్తి సభ్యత్వం ఉంది. భారతదేశ పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టర్ అయిన ప్రసార భారతి ఏ ఐ బీ డీ యొక్క వివిధ సేవలను ఉపయోగించుకుంటుంది.భారతదేశం 1978, 1985, 2003లో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి 19-21 సెప్టెంబర్, 2022 నుండి న్యూఢిల్లీలో 47వ వార్షిక సమావేశం/20వ ఏ ఐ బీ డీ జనరల్ కాన్ఫరెన్స్ మరియు అనుబంధ సమావేశాలు 2022కి ఆతిథ్యమిచ్చే గౌరవాన్ని మళ్లీ పొందింది.

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల, సెప్టెంబర్ 20: తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవీ.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 5వ తేదీ వరకు శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించినట్లు చెప్పారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని అనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు.

కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి 11 గంటల వరకు శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు.

ఈ కార్యక్రమంలో ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, ఆలయ డెప్యూటీ ఈవో రమేష్‌బాబు, విజివో బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి, పార్‌పత్తేదార్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టీటీడీకి రూ.1.02 కోట్లు విరాళం

తిరుమల, సెప్టెంబర్ 20: చెన్నైకి చెందిన సుబీనాబాను, అబ్దుల్ ఘనీ దంపతులు టీటీడీకి రూ.1.02 కోట్లు విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో దాతలు విరాళం చెక్కును ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందించారు. ఇందులో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.15 లక్షలు, ఇటీవల తిరుమలలో ఆధునీకరించిన పద్మావతి విశ్రాంతి భవనంలో నూతన ఫర్నిచర్, వంటశాలలో పాత్రలకు రూ.87 లక్షలు విరాళంగా అందజేశారు.

ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్.. వివేక్ వెంకట్ స్వామి..

మహబూబాబాద్, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): తొర్రూరు పట్టణ కేంద్రంలో తొర్రూరు బీజేపీ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ను కేసీఆర్ తన అవినీతి పాలనతో అప్పుల కుప్పగా మార్చాడని , రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ తల్లికి బీజేపీ నేతృత్వంలో విముక్తి కాబోతుంది అని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు అయ్యే నాటికి దేశంలో ధనిక రాష్ట్రం గా ఉన్న తెలంగాణ నేడు 5 లక్షల కోట్ల అప్పులతో ఉంది అని, కేసీఆర్ కుటుంబం విచ్చలవిడి అవినీత

గిడ్డంగి గోధాం పునర్నిర్మాణం

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రం లో 20 లక్షల నిధులతో డి ఎం అండ్ హెచ్ ఓ, ములుగు ఏరియా ఆసుపత్రి ఔషధ గిడ్డంగి గోధాం పునర్నిర్మాణ0 భవనాన్ని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ , జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐ టి డి ఎ పి ఓ అంకిత్ లతో కలసి ప్రారంభించారు.

70 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా సహకార అధికారి కార్యాలయం

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి):్లా కేంద్రం లోని బండారుపల్లి వెళ్ళే మార్గంలో 70 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన జిల్లా సహకార అధికారి కార్యాలయంను రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ , జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐ టి డి ఎ పి ఓ అంకిత్ లతో కలసి ప్రారంభించారు.

అనంతరం జిల్లా సహకార అధికారి కార్యాలయం మొదటి అంతస్తులో నున్న డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు నోటి మాత్రలు మరియు ఐయుడి ఇంట్రా యుటరిన్ డివైస్ మరియు అంతర ఇంజక్షన్లు ఇవి తాత్కాలిక పద్ధతులు మరియు కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు స్త్రీలకు ట్యూ బెక్టమీ పురుషులకు వ్యాసక్తమి ఎన్ ఎస్ వి ఆపరేషన్లకు సంబంధించిన గోడపత్రికను మంత్రి సత్యవతి రాథోడ్ విస్తృత ప్రచార నిమిత్తము ప్రజలకు చేరువయేలా ఉండేందుకు ప్రారంభించారు.

ములుగు జిల్లా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి సత్యవతి రాథోడ్.

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): మంగళవారం ములుగు జిల్లా కేంద్రం లో 20 లక్షల తో పునర్నిర్మించిన గాంధీ పార్క్ కమ్యూనిటీ భవనాన్ని జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ , జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య,

ఐ టి డి ఎ పి ఓ అంకిత్ లతో కలసి రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమములో జెడ్పి వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, ములుగు ఎంపీపీ గంధ్రకోట శ్రీదేవి సర్పంచ్ బండారి నిర్మల ఎంపీటీసీలు సంబంధిత అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



విజయవంతంగా పీయూష్ గోయల్ సౌదీ అరేబియా పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: భారత-సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలి మంత్రివర్గ సమావేశానికి హాజరయ్యేందుకు కేంద్ర వాణిజ్యం పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ జౌళి శాఖ మంత్రి పీయూష్ గోయల్ 2022 సెప్టెంబర్ 18 నుండి 19 వరకు సౌదీ అరేబియా సందర్శించారు. సౌదీ ఇంధన శాఖ మంత్రితో పాటు, భారతదేశం-సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలి ఆర్థిక పెట్టుబడుల కమిటీ మంత్రివర్గ సమావేశానికి రాయల్ హైనెస్ ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ అల్-సౌద్ నహ అధ్యక్షత వహించారు. వ్యూహాత్మక భాగస్వామ్య మండలి అక్టోబర్, 2019లో భారత ప్రధాని సౌదీ అరేబియా పర్యటన సందర్భంగా ఏర్పాటయింది. ఇందులో రాజకీయ, భద్రత, సామాజిక సాంస్కృతిక కమిటీ ఆర్థిక వ్యవస్థ పెట్టుబడులపై కమిటీ అనే రెండు ప్రధాన స్తంభాలు ఉన్నాయి.

పర్యటన సందర్భంగా సౌదీ అరేబియా వాణిజ్య మంత్రి డా. మజిద్ బిన్ అబ్దుల్లా అల్-కస్సాబి ద్వైపాక్షిక వాణిజ్యం, వాణిజ్యం పెట్టుబడుల అనుసంధానాల మొత్తం శ్రేణిపై విస్తృత చర్చలు జరిపారు. వాణిజ్యం వాణిజ్యం వైవిధ్యత విస్తరణ, వాణిజ్య అడ్డంకుల తొలగింపు, పారిశుధ్య ఫైటోసానిటరీ చర్యలు వాణిజ్య నివారణలకు సంబంధించిన అత్యుత్తమ సమస్యలతో సహా, సౌదీ అరేబియాలో భారతీయ ఫార్మా ఉత్పత్తుల ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ మార్కెటింగ్ అధికారం, రూపాయి?-రియాల్ వాణిజ్యాన్ని సంస్థాగతీకరించే సాధ్యత, పరిచయం సౌదీ అరేబియాలో యూపీఐ రూపే కార్డులు; అనేవి చర్చలో కీలకాంశాలుగా ఉన్నాయి.

''హెచ్.ఇ.తో ఫలవంతమైన సమావేశం జరిగింది. డాక్టర్ మాజిద్ బిన్ అబ్దుల్లా అల్-కస్సాబి, వాణిజ్య మంత్రి, కేఎస్ఏ భారతదేశం? సౌదీ అరేబియా మధ్య ఆర్థిక సంబంధాలను పెంపొందించడానికి ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించడానికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత వైవిధ్యపరచడానికి మార్గాలను చర్చించారు" అని మంత్రి సమావేశం తర్వాత ట్వీట్ చేశారు. మంత్రి హెచ్.ఈని కూడా కలిశారు. మిస్టర్ ఖలీద్ అల్-సలేం, రాయల్ కమిషన్ ఆఫ్ జుబైల్ యాన్బు, హెచ్.ఈ.ఇంజి. సౌదీ ఎగ్జిమ్ బ్యాంక్ సీఈఓ సాద్ అల్-ఖల్బ్ సౌదీ అరేబియాలోని పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇతర సీనియర్ అధికారులు. రెండు దేశాల ఎగ్జిమ్ బ్యాంకుల సంస్థాగత టై-అప్, మూడవ దేశాల్లో ఉమ్మడి ప్రాజెక్టులు, ప్రమాణాల పరస్పర గుర్తింపు, స్టార్టప్ ఇన్నోవేషన్ బ్రిడ్జి ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సహకారాన్ని బలోపేతం చేయడం వంటి విస్తృత శ్రేణిలో చర్చలు జరిగాయి. భారతదేశం నుండి ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్, పెట్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, టెక్నికల్ టెక్స్‌టైల్స్, మైనింగ్ పెరుగుతున్న ప్రాజెక్ట్ ఎగుమతులలో నిర్మాణం, రైల్వేలు, పారిశ్రామిక తయారీ సహకారం డొమైన్‌లు. "హెచ్ఈతో ఉత్పాదక సమావేశం జరిగింది. ఖలీద్ అల్-సలేం, సౌదీ అరేబియాలోని జుబైల్ ఉ యాన్బు కోసం రాయల్ కమిషన్ ఛైర్మన్. రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు పరస్పర ప్రయోజనకరమైన అవకాశాల శ్రేణిని గుర్తించారు" అని గోయల్ హెచ్ఈతో తన భేటీపై ట్వీట్ చేశారు. మిస్టర్ ఖలీద్ అల్-సలేం. పర్యటన సందర్భంగా మంత్రి సౌదీ అరేబియాలోని ప్రముఖ వ్యాపారవేత్తలతో సీఈఓ రౌండ్ టేబుల్‌లో కూడా పాల్గొన్నారు. భారతదేశం నుండి పెరుగుతున్న ఎగుమతులను ప్రోత్సహించడం, భారతదేశంలోకి అంతర్గత పెట్టుబడులను సులభతరం చేయడం, వినూత్న మార్గాలు ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత లోతుగా విస్తృతంగా ఆధారం చేసుకునే మార్గాలపై చర్చలు దృష్టి సారించాయి. "సౌదీ అరేబియాలోని వివిధ రంగాలకు చెందిన కంపెనీల సీఈఓ లతో సుసంపన్నమైన పరస్పర చర్య జరిగింది. రెండు దేశాల మధ్య వాణిజ్యం ఉ పెట్టుబడి బంధాలను మరింత బలోపేతం చేయడం పట్ల వారి ఉత్సాహాన్ని చూసి సంతోషిస్తున్నాను" అని ఆయన పరస్పర చర్య గురించి ట్వీట్ చేశారు.

గోయల్ హెచ్ఆర్హెచ్ పీఆర్తో కూడా సంభాషించారు సౌదీ అరేబియాలోని ఇంధన శాఖ మంత్రి అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ అల్ సౌద్. "వాతావరణ మార్పుల సున్నితత్వంతో ఇంధన భద్రత ఆర్థిక వృద్ధి ఉ శ్రేయస్సును ఎలా అందించగలదో చర్చించారు. మా రెండు దేశాల మధ్య పునరుత్పాదక ఇంధనంలో బలమైన భాగస్వామ్యంపై చర్చించారు" అని ఆయన సమావేశం గురించి ట్వీట్ చేశారు. భారతీయ ఉత్పత్తులను ముఖ్యంగా మిల్లెట్స్, టెక్స్‌టైల్స్ మొదలైన ఆహార ఉత్పత్తులను జరుపుకోవడానికి రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా గోయల్ రియాద్‌లో "ది ఇండియా వీక్"ని కూడా ప్రారంభించారు.''సౌదీ అరేబియాలో బ్రాండ్ ఇండియా మెరుస్తోంది!" అని మంత్రి ట్వీట్ చేశారు. తన పర్యటనలో మంత్రితో పాటు వ్యవసాయం, వాణిజ్యం, ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రిత్వ శాఖలు నీతి ఆయోగ్ నుండి అదనపు కార్యదర్శులు జాయింట్ సెక్రటరీల స్థాయి అధికారులతో కూడిన ప్రతినిధి బృందం కూడా ఉంది.

శాస్త్రీయ దృక్పథాన్ని సృష్టించి, మానవాళి భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయాలు ఐఐటీలు- శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు ఐఐటీ మద్రాస్ వ్యూహాత్మక ప్రణాళిక 2021-27ను విడుదల చేశారు. ఇది ఇన్స్టిట్యూట్‌తో పాటు క్వాంటమ్ సైన్సెస్ అండ్ కోటక్-ఐఐటీ (ఎం) సేవ్ ఎనర్జీ మిషన్‌కు కోసం అంకితమైన ఎంఫాసిస్ సెంటర్ కోసం ప్రతిష్టాత్మక వృద్ధి దశను ప్రతిపాదించింది. ఎంఎస్ఎంఈలు ఎనర్జీ వినియోగాన్ని తగ్గించడంలో సహాయపడటానికి కోటక్ నుండి సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయబడిన 'కోటక్ ఐఐటీఎం సేవ్ ఎనర్జీ' మిషన్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. సెంటర్ ఫర్ క్వాంటం ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ మరియు కంప్యూటింగ్ (సిక్యూయూఐసీసీ) వృద్ధికి మద్దతు ఇచ్చినందుకు ఎంఫాసిస్ బృందాన్ని సత్కరించారు. అలాగే డేటా సైన్స్‌లో బిఎస్సీ ప్రోగ్రామ్‌లో ఎంపికైన విద్యార్థులకు డిప్లొమా సర్టిఫికేట్‌లను కూడా మంత్రి ప్రదానం చేశారు.

ఐఐటీ మద్రాస్ అభివృద్ధి చేసిన స్వదేశీ జీడీఐ ఇంజిన్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. టీవీఎస్ మోటార్ కంపెనీ మద్దతుతో ఐఐటీ (ఎం) రూపొందించిన తక్కువ ధర కూరగాయల బండిని ప్రారంభించారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ కామకోటి, ప్రొఫెసర్ మహేశ్ పంచాగ్నుల, ప్రొఫెసర్ ఏ రమేష్, ప్రొఫెసర్ అభిజిత్ దేశ్ పాండే, మద్రాస్ ఐఐటీ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

5జీ టెస్ట్ బెడ్ ప్రదర్శనతో పాటు అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్ డెవలప్‌మెంట్ సెంటర్,ఐఐటీ మద్రాస్ ఆధారిత స్టార్టప్ అగ్నికుల్ కాస్మోస్ రాకెట్ ఫ్యాక్టరీ, హెల్త్‌కేర్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్, సుధా గోపాలకృష్ణ వంటి ఇతర పరిశోధనా సదుపాయాలతో పాటు ఐఐటీ మద్రాస్ ఇంక్యుబేషన్ సెల్, బ్రెయిన్ సెంటర్, క్యాంపస్‌లోని 1వ 3డి-ప్రింటెడ్ హౌస్‌ను మంత్రి సందర్శించారు.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ..అకడమిక్ ఎక్సలెన్స్‌తో పాటు దేశ నిర్మాణానికి సంబంధించిన ఈ కార్యక్రమాలను ప్రారంభించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదని..శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, మానవాళి భవిష్యత్తును తీర్చిదిద్దేకు ఏర్పాటు చేసిన దేవాలయాలని అన్నారు. ఐఐటీలపై మన సమాజానికి మంచి అంచనాలు ఉన్నాయని అన్నారు. మన ఐఐటియన్లు అభివృద్ధికి టార్చ్ బేరర్లుగా ఉండాలని..బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రపంచం మొత్తం మద్రాస్ ఐఐటీకి వచ్చే రోజు ఎంతో దూరంలో లేదని అన్నారు. 3డి-ప్రింటింగ్ టెక్నాలజీ వంటి ఆలోచనలు నిర్మాణాన్ని విప్లవాత్మకంగా మార్చగలవని సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయని అన్నారు.

సమాజానికి తిరిగి ఇచ్చే సంస్కృతి భారతదేశంలో ఉందని భారతదేశం సమాజం మంచిని మాత్రమే ఆవిష్కరిస్తుందని శ్రీ ప్రధాన్ అన్నారు.ఐఐటీ మద్రాస్ అందించిన సాంకేతిక మద్దతుతో భారతదేశం 2023 చివరి నాటికి స్వదేశీ 5జీని విడుదల చేయనుందని మంత్రి అన్నారు.

ఐఐటీల్లో ఉన్న టాలెంట్ తనకు ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోందని మంత్రి అన్నారు. మన విద్యార్థులు తమ బలాన్ని పునరుజ్జీవింపజేయాలని వారి 'చేతన' మళ్లీ పుంజుకోవాలని చెప్పారు. ఐఐటీయన్లు సామాజిక మార్పును తీసుకురావాలని అలాగే ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా మారాలని అన్నారాయన.

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు 'పంచప్రాణ్'ను స్వీకరించాలని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మనందరికీ విజ్ఞప్తి చేశారని మంత్రి తెలియజేశారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మరియు విక్షిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ఐఐటీ మద్రాస్ వంటి సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. రాబోయే 25 ఏళ్లు మనందరికీ చాలా ముఖ్యమైనవి. అమృత్ కాల్‌లోకి ప్రవేశిస్తున్న క్రమంలో మనల్ని వలసరాజ్యం చేసిన దేశం కంటే మనం ముందుకు దూసుకుపోయాము. భారతదేశం అపూర్వమైన వేగంతో అభివృద్ధి చెందుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌కు భారీ దేశీయ అవసరాలు ఉంటాయని వీటిని మన ఐఐటీలు పూర్తి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

ఎంట్రప్రెన్యూర్‌షిప్‌లో విద్యార్థులు సాధించిన విజయాలను జరుపుకోవడానికి, ప్రజా ప్రయోజనాలకు పేటెంట్‌లను ఫైల్ చేయడానికి మరియు పేదలు నాణ్యమైన జీవనాన్ని సాగించేందుకు అవసరమైన ఆవిష్కరణలు చేయాలని ఐఐటి మద్రాస్‌కు మంత్రి పిలుపునిచ్చారు.

జిల్లాలో అటవీ సంపదను సంరక్షించాలి

-పోడు రైతు అర్హులకు పట్టాలు అందించుటకు అటవీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు
-సమన్వయంతో త్వరితగతిన చర్యలు తీసుకోవాలి ::
-రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్.

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో అటవీ సంపదను సంరక్షించుకోవ డంతోఎ ాటు అటవీ, రెవెన్యూ, పోలీస్ శాఖ లు సమన్వయంతో పోడు రైతు అర్హులకు పట్టాలు అందించి, హక్కు కల్పించేందుకు ప్రభుత్వ మార్గదం శకాలకు అనుగుణంగా సత్వర చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోడు వ్యవసాయ భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ యస్. కృష్ణ ఆదిత్య, ఐ టి డి పి ఓ అంకిత్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్, డి ఎఫ్ ఓ లావణ్య లతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువ అడవులు ఉన్న జిల్లా ములుగు అని తాడువాయి మండలం లింగాల, బంధాల గ్రామాలలో పోడు భూముల సమస్య ఎక్కువ ఉన్నాయన్నారు. పోడు భూముల పట్టాల సమస్య పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ననుసరించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. విడుదల చేసిందని, ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా సంబంధిత శాఖలు సమన్వయం తో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

చట్టం అమలులోకి వచ్చిన అనంతరం వచ్చిన విజ్ఞప్తుల కు అర్హులను గుర్తించి పట్టాలు ఇవ్వడం జరిగిందని, జిల్లాకు సంబంధించి ఇంకనూ 91 వేల 843 ఎకరాలకు గాను 34,044 దరఖాస్తులు వచ్చాయని, వాటిని క్షేత్ర స్థాయిలో టెక్నికల్ సిబ్బంది బృందాలతో సర్వే చేపట్టి పరిశీలన చేయాలని మంత్రి అన్నారు. అదే విధంగా అటవీ సంపదను కాపాడుకోవడం తో పాటు, భవిష్యత్తులో ఆక్రమణ కు గురి కాకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అరుహులైన ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలు అందించి, హక్కు కల్పించేందుకు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రి అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ డి ఆర్ ఓ కే రమాదేవి డివిజినల్ ఫారెస్ట్ అధికారి బాజీరావు పటేల్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య, జెడ్ పిటి సిలు, ఎంపీపీలు, ఎం పి టి సి లు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ ములుగు అడవి జిల్లాని ఆదివాసులు ఎక్కువ ఉన్న ప్రాంతమని పోడు భూముల సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో త్వరలో నిర్ధారణ కమిటీ రిపోర్ట్ ప్రకారం పోడు రైతులకు పట్టాలు జారీ చేసే ప్రక్రియ ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాలలో పోడు రైతుల సమస్యలు పరిష్కరించాలని పోడు రైతులకు ఇంతకు ముందుకు పట్టాలు జారీ చేసిన వారికి బోర్లు వేసుకోవడానికి ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇవ్వాలని, పోడు భూములలో వ్యవసాయం చేయుటకు ట్రాక్టర్లు వెళ్ళుటకు అనుమతి ఇవ్వలని ఆమె కోరారు.

జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి జిల్లా మంత్రివర్యులు సారథ్యం లో జిల్లా స్థా యి కమిటీ ఏర్పాటు చేసి పోడు భూముల సమస్య పరిష్కారానికి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని పార్లమెంట్ సభ్యులు ,స్థానిక శాసనసభ్యులు ,జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఎస్పీ, జిల్లా అటవీశాఖ అధికారి, ఐ .టి.డి. ఏ ప్రాజెక్ట్ అధికారులు సభ్యులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ కన్వీనర్ గా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో పట్టాల జారీకై 34,044 దరఖాస్తులు వచ్చాయని వీటి పరిష్కారానికి గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇప్పటికే నియమించబడిన ఫారెస్ట్ రైట్స్ కమిటీల తోపాటు జిల్లాలో క్షేత్రస్థాయి పరిశీలన, సర్వే నిర్వహించేందుకు 174 గ్రామ పంచాయతీలలోని ప్రతి హ్యాబిటేషన్లలో ఇట్టి ప్రక్రియ నిర్వహించేందుకు బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

నిరుపేద దళితులకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే సీతక్క..

ఎమ్మెల్యే సీతక్క దిష్టి బొమ్మ దహనం చేసిన దళితులు...
దళిత బంధు అమలులో జిల్లా అధికారుల తీరు సిగ్గు చేటు...
ప్రజాప్రతినిధులకు సమాచారం లేకుండా దళిత బంధు సమావేశం అధికారులు ఎలా నిర్వహిస్తారు అని ప్రశ్న..

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఈరోజు ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కొంపెల్లి హరిబాబు ఆధ్వర్యంలో దళితుల బంధు యూనిట్లు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించి ములుగు నియోజకవర్గంలో నిరు పేద దళితులకు అన్యాయం చేసింది అంటూ దళితులు రోడ్డుపైకి వచ్చి మానవహారం నిర్వహించి ఎమ్మెల్యే సీతక్క దిష్టిబొమ్మను దహనం చేశారు.

డౌన్ డౌన్ ఎమ్మెల్యే సీతక్కడౌన్ డౌన్ ఈడీ,జిల్లా అధికారులు తీరు నశించాలి నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర ఉద్యమకారుడు ఊట్ల మోహన్,తెరాస నాయకులు దర్శనాల సంజీవ,పిఏసియాస్ డైరెక్టర్ దూడపక రాజేందర్,మునిగల వెంకన్న, మాట్లాడుతూ...

ముఖ్యమంత్రి కేసీఆర్ గారు దళితుల అభ్యున్నతికి దళిత బంధు పథకం ప్రవేశ పెట్టికుటుంబానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు.

ములుగు నియోజకవర్గనికి 100 యూనిట్లు కేటాయించి స్థానిక ఎమ్మెల్యేకు అధికారాలు ఇవ్వగా ఇదే అదునుగా భావించిన ఎమ్మెల్యే సీతక్క ఆమె అనుచరులకు దళిత బంధు కేటాయించిది అన్నారు.

దళిత బంధు సీతక్కకు ఓట్లు వేసి గెలిపించిన నిరు పేద దళితులు గుర్తుకు రాలేదా.. కనపడలేదా....అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఎంతో మంది చదువుకొని స్వయం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న దళితులకు దళిత బంధు కేటాయించకుండా సీతక్క అనుచరులకు కేటాయించడం ఏంటి అని ఎదురు ప్రశ్నించారు.

నిత్యం ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని తిడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించుకున్న ఎమ్మెల్యే సీతక్క దళితులకు సమాధానం చెప్పాలి అన్నారు.

దళిత బంధు అమలు సమావేశంలో ప్రజాప్రతినిధులు లేకుండా వారికి సమాచారం ఇవ్వకుండా జిల్లా అధికారులు కాంగ్రెస్ కండువా కప్పుకున్న రీతిగా వ్యవహరించడం సిగ్గు చేటు అన్నారు.

దళిత వాడలకు రాకుండా ఎమ్మెల్యే సీతక్కను అడ్డుకుంటామని తెలిపారు.

ఈయొక్క కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లకావత్ నర్సిమహా నాయక్,మునగాల వెంకన్న,మండల యూత్ అధ్యక్షులు జన్ను రాంబాబు,గోవిందరావుపేట గ్రామ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్,

అంబల నరేందర్,పసుల భద్రయ్య,కదరీ సంజీవ,మంతెన రాజేందర్,ఈర్ల అజయ్,

విజయ్ కుమార్,శ్యామ్, సాంబయ్య, కిరణ్, కృష్ణ, రవి, కుమార్, వెంకన్న, కోటి, చిరంజీవ,అశోక్,ఎర్ర వెంకటేష్,సంపత్,పోలేపక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా మంత్రి సత్యవతిని అడ్డుకున్న టీఆర్ఎస్ శ్రేణులు.

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఈరోజు ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ నుములుగు జిల్లా టీఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ ని దళితులు గట్టమ్మ దగ్గర అడ్డుకున్నారు.

వర్షంలో దళితులు ములుగు గడ్డ పైనఅడుగు పెట్టొద్దు అని నినాదాలు చేశారు.

జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మంత్రి సత్యవతి రాథోడ్ కాళ్ళు పట్టుకొని దళితుల కోసం న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఎంపీ కవిత ఎంపీ ఎలక్షన్లలో కార్యకర్తలను ఏమి చేసింది..

మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లాకు వచ్చి ఏమి చేసింది.

ఉమ్మడి జిల్లా అయిన మంత్రులు అందరూ కలిసి ములుగు ఎమ్మెల్యేతో సమాధానం పడటం ఏంటి...మీ రహస్య ఒప్పందాలు ఏమిటి...

కార్యకర్తలకు వివరించాలి అని పట్టు పట్టారు.వర్షం సైతం లెక్క చెయ్యకుండా టీఆర్ఎస్ శ్రేణులు మంత్రి సత్యవతి రాథోడ్ అడ్డుకున్నారు.

యూరప్ టూర్‌లో అస్వస్థతకి గురైన వ్యక్తి- మోడీపై అభిమానంతో ఫ్రీగా ట్రీట్ మెంట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: ప్రైవేటు ఆసుపత్రులతో వ్యవహారం అంటే అతి ఖరీదైనదని తెలిసిందే.అయితే ఓ భారతీయ పర్యాటకుడికి మాత్రం ఫ్రాన్స్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందింది. గుజరాత్ లోని వడోదరకు చెందిన అనిల్ గోయల్ అనే వ్యక్తి కు

అవ్వ తాతలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ పలకరింపు

– వృద్ధాశ్రమాన్ని సందర్శించి వస్త్రాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన పొంగులేటి శీనన్న

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి) :సీతారాంపురం గ్రామంలో మానవయ్య వృద్ధుల ఆశ్రమాన్ని మంగళవారం తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్నటువంటి అవ్వ తాతలతో ముచ్చటించారు. వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు వస్త్రాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అశ్వాపురం మండలం ఎంపీపీ శ్రీమతి ముత్తినేని సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండీ షరీఫుద్దీన్, మండల కో–ఆప్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు షేక్ ఖదీర్, ఎంపీటీసీ కమటం నరేష్, వేములపల్లి రమేష్, ఓరుగంటి రమేష్, ముత్తినేని వాసు, వీరమాచినేని రాజా, బికసాని సత్యనారాయణ, ఆశ్రమ నిర్వాహక అధ్యక్షులు వాసిరెడ్డి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ కమటం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణకు టీటీడీ శ్రీకారం .. భక్తుల అరచేతిలో తిరుమల మార్గదర్శిని

తిరుమల, సెప్టెంబర్ 20: వివిధ ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులు ఆండ్రాయిడ్ ఫోన్ ఉంటే చాలు ఎవరినీ అడగకుండా ఒక చోటి నుంచి మరో చోటికి సులువుగా చేరుకోవచ్చు. సాంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించి టీటీడీ ఈ నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టింది. తిరుమలలో తన కార్యాలయంలో ఈవో ఏవీ ధర్మారెడ్డి మంగళవారం ఈ విధానాన్ని పరిశీలించారు. తిరుమలలో టీటీడీకి సంబంధించిన అతిథి గృహాలు, వసతి సముదాయాలు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లు, లడ్డూ కౌంటర్లు, ఆసుపత్రి, పోలీస్ స్టేషన్లు, విజిలెన్స్ కార్యాలయాలు ఇలా భక్తులకు అవసరమైన సుమారు 40 విభాగాల సమాచారాన్ని టీటీడీ క్యూఆర్ కోడ్ లో నిక్షిప్తం చేస్తుంది.

భక్తులు బస్టాండ్ లో దిగి సీఆర్వో, అదనపు ఈవో కార్యాలయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఇలా ఎక్కడికి వెళ్లాలనుకున్నా టీటీడీ వివిధ ప్రాంతాల్లో అందుబాటులో ఉంచిన క్యూ ఆర్ కోడ్ ను తమ మొబైల్ లో స్కాన్ చేస్తే వారికి విభాగాల వారీగా పేర్లు కనిపిస్తాయి. అందులో తాము ఎక్కడికి వెళ్ళాలో ఆ ప్రాంతం మీద క్లిక్ చేస్తే మ్యాప్ డిస్ ప్లే అయ్యి నేరుగా అక్కడికి తీసుకుని వెళుతుంది. టీటీడీ ఇంజినీరింగ్, ప్రజా సంబంధాల విభాగాలు తయారు చేసిన ఈ విధానాన్ని ఈవో అభినందించారు. ఇది భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. సేవా సదన్ నుంచి వివిధ ప్రాంతాల్లో సేవ చేయడానికి వెళ్ళే శ్రీవారి సేవకులు వారు వెళ్ళాల్సిన ప్రాంతం కనుక్కోవడానికి ఇబ్బంది పడుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రయోగాత్మకంగా శ్రీవారి సేవకుల ద్వారా ఈ విధానం అమలు అమలు చేయాలని పీఆర్వోను ఈవో కోరారు.

పోడు సాగుదారులకు హక్కు కల్పించాలి : విప్ కాంతారావు

ఖమ్మం, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): పోడు భూముల సమస్య పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అనుసరించి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసింది. అందులో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. కలెక్టరేట్‌లో పోడు భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ.. జిల్లాలో అటవి సంపదను సంరక్షించుకోవడంతో పాటు అర్హులైన పోడు సాగుదారులకు హక్కు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, అశ్వరావుపేట ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, జెడ్పీ చైర్ పర్సన్ కోరం కనకయ్య, భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రు జిల్లా ఫారెస్ట్ అధికారి రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు..

వరంగల్, సెప్టెంబర్ 20: నర్సంపేట ప్రొహిబిషన్ ఉ ఎక్సైజ్, నల్లబెల్లి పోలీలు కలిసి మంగళవారం ఉదయం సంయుక్తంగా ముదుచేర్కల పల్లి, లైన్ తండా, రుద్రగూడెం గోవిందాపురం గ్రామాలలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా అక్రమంగా నాటుసారా రవాణా చేస్తున్న భూక్యా నరేష్ ను అదుపులోకి తీసుకొని అతని వద్ద లభించిన 30 లీటర్ల నాటుసారాను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా నాటుసారా తయారు చేస్తున్న అంగోతు నీలా, వెంకన్న, భూక్యా రాజులపై కేసు నమోదు చేసి వారి వద్ద లభించిన 10 లీటర్ల నాటు సారాను, 5 కిలోల పటికను స్వాధీనం చేసుకొని, 100లీటర్ ల బెల్లం పానకాన్ని ధ్వసం చేశారు. ఈ దాడుల్లో రాజేశ్వరి ఖఉఖూఎ నర్సంపేట, నల్లబెల్లి ఖూఎ రాజారాం, ఖ్ఖఉలు సదానందం, లింగేశ్వర్, ఖఅలు రామూర్తి, స్వర్ణ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం వచ్చే అవకాశమున్నందున సంబంధిత అధికారులు సన్నద్ధంగా ఉండాలి

మెదక్, సెప్టెంబర్ 20 : నేటినిజం ప్రతినిధి): ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశమున్నందున సంబంధిత అధికారులు సన్నద్ధంగా ఉండవలసినదిగా అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. మంగళవారం తన ఛాంబర్ లో ఖరీఫ్ 2022–23 కు సంబంధించి నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో అక్టోబర్ 15 తరువాత భారీగా మార్కెట్ కు ధాన్యం వచ్చే అవకాకాశమున్నదని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండవలసినదిగా సూచించారు. ఏ–గ్రేడు రకం ధాన్యం కు 2,060, సాధారణ రకం ధాన్యం కు 2040 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. గత ఖరీఫ్ లో మాదిరే ఈ ఖరీఫ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఐ.కె.పి ఆధ్వర్యంలో 350 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా సహకార అధికారి, డిఆర్ డిఓ కు సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్, తేమను కొలిచే యంత్రాలు, డిజిటల్ కాంటాలు అందుబాటులో ఉంచాలని, ప్రస్తుతమున్న వాటిలో చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటె వెంటనే చేపట్టాలని, ఇంకా అవసరమైన వాటికి ఇండెంట్ పెట్టాలని మార్కెటింగ్ అధికారికి సూచించారు. ధాన్యం సేకరణలో ప్రధాన సమస్య గోనె సంచులు, రవాణా అని, సుమారు ఒక కోటి 60 లక్షల గోనె సంచులు అవసరమవుతాయని, కాగా 40 లక్షలు అందుబాటులో ఉన్నాయని, మిగతా వాటిని తెప్పించుటకు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కు సూచించారు. ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడంతో పాటు పొరుగు జిల్లాలకు తరలించుటకు వీలుగా రెండు వేల లారీలు సమకూర్చవలసినదిగా జిల్లా రవాణాధికారికి సూచించారు. గతంలో రైస్ మిల్లుల కాంటాల వద్ద తూకంలో అవకతవకలు జరిగాయని, ఈ దఫా అలా జరగకుండా చూడవలసినదిగా లీగల్ అండ్ మెట్రాలజీ అధికారికి సూచించారు. ధాన్యం ఎక్కువగా వచ్చే పెద్ద కొనుగోలు కేంద్రాలలో పోలీసులను ఏర్పాటు చేయవలసినదిగా పోలిసు అధికారులకు సూచించారు. పంట కోతలు ఒకేసారి కాకుండా రైతులకు టోకెన్లు ఇచ్చి ఆ ప్రకారం కోతలు కోసి 17 శాతం తేమ మించకుండా, తాళు లేకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా రైతులలో అవగాహన కలిగించాలని వ్యవసాయాధికారి సూచించారు. సహాయ వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులతో సమన్వయము చేసుకుంటూ కేంద్రాలకు ఎంత ధాన్యం వచ్చేది ఖచ్చితమైన వివరాలు అందించాలని , ముందస్తుగా వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయాధికారిని ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎప్పటికప్పుడు లారీలలో తరలించుటకు హమాలీల ఏర్పాటు, రైతులకు డబ్బులు సకాలంలో చెల్లించుటకు ట్రక్ షీట్, టాబ్ ఎంట్రీ త్వరితగతిన చేయాలని, మిల్లులలో ధాన్యం అన్ లోడింగ్ సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ దఫా ధాన్యం సేకరణలో రెవిన్యూ సిబ్బంది ఉండరని, ఏం.పి .డి.ఓ.లు, ఏం.పి .ఓ. లు , పంచాయతీ కార్యదర్శులు పూర్తి భాగస్వామ్యం ఉండేలా చూడవలసినదిగా జిల్లా పరిషద్ సీఈఓ కు సూచించారు. పెద్ద ఎత్తున మార్కెట్ కు ధాన్యం వచ్చే అవకాశమున్నందున ఒక యజ్ఞంలా భావించి అందరు సమన్వయంతో పనిచేయాలని, బయటి నుండి కేంద్రాలకు ధాన్యం రాకుండా నిఘా పెట్టాలని, కొనుగోళ్ల ప్రక్రియ ముగిసే వరకు అధికారులకు సెలవులు ఇవ్వబడవని రమేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జెడ్.పి . సీఈఓ శైలేష్, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్ , జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ గోపాల్, డి.ఎస్.ఓ. శ్రీనివాస్, వ్యవసాయాధికారి ఆశాకుమారి, డి.సి.ఓ. కరుణ, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, లీగల్ మెట్రాలజీ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టెన్షన్ ఎందుకు దండగా...! పొంగులేటి అండ ఉండగా...!!

– దుమ్ముగూడెంలో మాజీ ఎంపీ శ్రీనివాసరెడ్డి పర్యటన

– బాధిత కుటుంబాలకు ఓదార్పు... ఆర్థికసాయం

– ఎల్లప్పుడూ అండగా ఉంటాననే హామీతో కొనసాగిన పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి) :ఏ అక్కా... అన్న... తమ్ముడు... చెల్లి బాధలు వడొద్దు.... పూట ఎలా గడుస్తుంది...? కష్టాలు ఎలా తొలగుతాయి..? అనే టెన్షన్ అసలే పెట్టుకోవదు... ఏ సమస్య వచ్చినా పరిష్కారించేందుకు ఓ అన్నగా... తమ్ముడిగా నేను అండగా ఉంటా..! ఏ క్షణమైనా బాధితులు వారి సమస్యను తన దృష్టికి తీసుకువస్తే చాలు క్షణాల్లో ఆ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని పర్ణశాల గోదావరి ముంపు ప్రాంతాలను పరిశీలించి బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. అదేవిధంగా నీతానాగారం, చిన్నబండిరేవు, పెద్దనల్లబెల్లి, చిన్ననల్లబెల్లి, సున్నం బట్టి, బైరాగులపాడు, దబ్బనూతల, కొత్తూరు, దుమ్ముగూడెం, లక్ష్మీనగరం, గంగోలు, నందులచలక, సీతారాంపురం, నర్సాపురం, పాతమారేడుబాక, తూరుబాక గ్రామాల్లో పర్యటించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆర్థికసాయాలను అందజేశారు. ఎల్లప్పుడూ శీనన్న అండగా ఉంటాడనే భరోసాను బాధితులకు కల్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, తదితరులు ఉన్నారు.

ప్రపంచం ముందుంచేందుకు భారతదేశానికి ఒక అవకాశాన్ని కల్పిస్తుంది- కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: శాస్త్ర సాంకేతిక శాఖ (స్వతంత్ర), భూ శాస్త్ర సహాయ (స్వతంత్ర), ప్రధానమంత్రి కార్యాలయం, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశక్తి, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ గ్లోబల్ క్లీన్ ఎనర్జీ యాక్షన్ ఫోరమ్ మీట్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతను ప్రపంచం ముందుంచేందుకు భారతదేశానికి ఒక అవకాశం కల్పిస్తుందని అన్నారు.

అత్యున్నత స్థాయి జాయింట్ మినిస్టీరియల్ అధికారిక ప్రతినిధి బృందం అధిపతిగా అమెరికాకు 5 రోజుల పర్యటనకు బయలుదేరే ముందు డాక్టర్ జితేంద్ర సింగ్ మీడియాతో మాట్లాడుతూ, వివిధ దేశాలకు చెందిన కనీసం 30 మంది మంత్రులు, వందలాది మంది సిఇఒలు మరియు వ్యాపార నాయకులు, శాస్త్రవేత్తలు మరియు విద్యావేత్తలతో సహా భాగస్వాములను ఈ ఫోరం ఒకచోటకు తీసుకువస్తుంది, క్లీన్ ఎనర్జీ ఆందోళనలకు సంబంధించిన సమస్యలలో ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం పోషించిన ప్రముఖ పాత్రకు ఇది ఒక అంగీకారమని అన్నారు.

వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ (యుఎన్ఎఫ్‌సిసిసి)కి తెలియజేయడానికి భారతదేశం యొక్క నవీకరించబడిన జాతీయంగా నిర్ణయించబడిన సహకారాన్ని (ఎన్‌డిసి) గత నెలలోనే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేసుకున్నారు.

నవంబర్ 2021లో ఇంగ్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగిన వాతావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ యొక్క ఆరూఖ26 సమావేశంలో, భారతదేశం తన వాతావరణ చర్య యొక్క ఐదు అమృత్ ఎలిమెంట్స్ (పంచామృతం) ప్రపంచానికి అందించడం ద్వారా వాతావరణ మార్పు కార్యక్రమాలను తీవ్రతరం చేయడంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేసింది.

ఆగస్టు 15, 2021న భారత 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ నేషనల్ హైడ్రోజన్ మిషన్ ను ప్రారంభించినట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. వాతావరణ లక్ష్యాలను చేరుకోవడంలో మరియు భారతదేశాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా మార్చడంలో ప్రభుత్వానికి సహాయపడటం ఈ మిషన్ లక్ష్యమని, ఇది 2030 నాటికి 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి మరియు పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి సహాయపడుతుందని ఆయన అన్నారు.

సున్నా ఉద్గార లక్ష్యాన్ని భారత్ సాధించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంలోని ఏ ఒక్క మంత్రిత్వ శాఖపై లేదని, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, నూతన మరియు పునరుత్పాదక ఇంధనం మరియు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడానికి ప్రారంభించబడింది) మంత్రిత్వ శాఖలు 'ఈంఓఇ ఎబెఆఎం' అంటే 'భారతదేశంలో హైబ్రిడ్ మరియు ఎలక్ట్రిక్ వాహనాలను వేగంగా ఉత్పత్తి చేయడం మరియు స్వీకరించడం కోసం ప్రారంభించిన పథకాన్ని అమలు చేసే బాధ్యత మంత్రిత్వ శాఖ) మొదలైనవి. . ఈ దిశలో భారతదేశం యొక్క ప్రయత్నాలకు చాలా పరకు చోదక శక్తిగా మారాయి.స్వదేశంలో మరియు విదేశాలలో క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలలో ఇటీవలి విజయాల నేపథ్యంలో, ప్రపంచ క్లీన్ ఎనర్జీ ఫోరమ్ యొక్క అన్ని రౌండ్ టేబుల్ సమావేశాలు అలాగే ముగింపు సమావేశంలో చాలా లోతైన చర్చ జరుగుతుందని తాను ఆశిస్తున్నానని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

గిరిజన తరుపున మంత్రిని కలిసిన ఎంపిటిసి రవీందర్ నాయక్.

మహబూబాబాద్, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ఎద్దవంగర మండలం గిరిజన ప్రజల తరువున గిరిజన నాయకులు రాష్ట్ర పంచాయతి రాజ్ మంత్రి దయాకర్ రావుకి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన బంజారాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు, గిరిజన బంధు ప్రకటించినందుకు మరియు త్వరలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మించబోయే గిరిజన ఆరాధ్య దేవుడైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణము, బంజారాల కమిటీ హాల్ , మెరామ తల్లి గుడి నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తానని , నిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేసిన రాష్ట్ర పంచాయత్ రాజ్ మంత్రి దయాకర్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం స్థాయిలోని గిరిజన నాయకులతోపాటు పెద్దవంగర మండల బొమ్మకల్ ఎంపీటీసీ, మహబూబాబాద్ జిల్లా ఎంపిటిసిల పోరం అధ్యక్షులు రవీందర్ నాయక్ సర్పంచులు పటేల్ నాయక్ , భీమా నాయక్, తెరాస గిరిజన నాయకులు సోమన్ననాయక్ , బాలునాయక్, దేవేందర్, పుల్ సింగ్ , హేమానినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం రోడ్డెక్కిన విద్యార్థులు- గంటకు పైగా ట్రాఫిక్ జామ్

రంగారెడ్డి, సెప్టెంబర్ 20: బస్సుల సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు రోడ్డెక్కి నిరసన వ్యక్తంచేశారు. గంటకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపుగా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సుల కోసం రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. బస్సుల లేకపోవడంతో స్కూళ్లు? కాలేజీలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్టీసీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. న్యాయం జరిగేంతవరకు వదిలేది లేదని హెచ్చరించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు తరలివచ్చి రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. చివరికి మొయినాబాద్ సీఐ లక్ష్మీ రెడ్డి జోక్యం చేసుకోవడంతో విద్యార్థులు శాంతించారు. బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

టీఎస్ ఐపాస్‌తో టూరిజంలో పురోగతి.. కొవిడ్ తర్వాత తెలంగాణలో పెరిగిన ఆదాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: తెలంగాణలో అమలుచేస్తున్న టీఎస్ ఐపాస్ సింగిల్ విండో విధానంతో పర్యాటక రంగంలో పురోగతి కనిపిస్తోందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఎండీ మనోహర్ సంతోషం వ్యక్తం చేశారు. మూడు రోజులుగా హిమాచల్ ప్రదేశ్ లోని ధరంశాలలో జరుగుతున్న పర్యాటక మంత్రుల జాతీయ సదస్సులో టూరిజం రంగంలో డిజిటల్ టెక్నాలజీ వాడకంపై మంగళవారం ఆయన ప్రసంగించారు. అనంతరం మనోహర్ ఆంధ్రప్రభతో సదస్సులో ప్రసంగించిన విషయాలను పంచుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు నూతన విధానాలు, చర్యల వల్ల కోవిడ్ తర్వాత పర్యాటక రంగ ఆదాయం 30 శాతం పెరిగిందని వెల్లడించారు. ఐటీ రంగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం టెక్నాలజీని ఉపయోగించి పర్యాటకాన్ని ప్రమోట్ చేస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్త జనాభాలో 7.5 శాతం మంది ఇంటర్నెట్ వాడుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాల గురించి ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్ స్టాల్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల ద్వారా మార్కెటింగ్ చేస్తున్నామని చెప్పారు.

గతంలో పర్యాటక ప్రాంతాల గురించి చెప్పాలంటే పేపర్లలోనో, టీవీలలోనో డబ్బులు ఖర్చు పెట్టి మరీ ప్రకటనలు ఇవ్వాల్సి వచ్చేదని, ఇప్పుడా అవసరం లేకుండానే సోషల్ మీడియా ద్వారా అన్ని విషయాలూ తెలుసుకునే అవకాశముందన్నారు. గతంలో టూరిస్టులకు ఛాయిస్ ఉండేది కాదన్న ఆయన, ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీ వాడకంతో పని సులభం అవుతోందన్నారు. టీఎస్ ఐపాస్ వల్ల అన్ని రకాల సర్టిఫికెట్లు సింగిల్ విండో ద్వారా ఇంటికే అందజేయగలుగుతున్నామని మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

టూరిస్టులు, అధికారులకు డిజిటల్ టెక్నాలజీ ఎంతో సౌకర్యవంతంగా వుంటోందన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన పనులు, ఖర్చు పెడుతున్న తీరు, జరుగుతున్న అభివృద్ధి వంటి వాటిని కేంద్ర పర్యాటక శాఖకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న విధానాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సదస్సులో మంత్రులకు సూచించారని మనోహర్ చెప్పారు.

కోవిడ్ తర్వాత విదేశీ పర్యాటకుల సంఖ్య తగ్గడంతో దేశీయ టూరిస్టులపై శ్రద్ధ పెట్టి చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని వివరించారు. పట్టణాలకు సమీపంలో ఉన్న చెరువులు, సరస్సులు, రిజర్వాయర్లను సుందరీకరించడం వల్ల స్థానిక పర్యాటకుల సంఖ్య పెరిగి రాష్ట్రానికి పర్యాటక ఆదాయం పెరిగిందని మనోహర్ చెప్పుకొచ్చారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగాయయన్నారు.

పల్లెల్లో ఉన్న వారు కూడా పర్యాటక ప్రాంతాలకు వెళ్ళడానికి ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. టూరిజం రంగంలో ఉత్తమ సేవలందిస్తూ ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతూ తెలంగాణ ముందుకెళ్తోందని మనోహర్ నొక్కి చెప్పారు. పర్యాటక రంగాభివృద్ధికి ఏయే రాష్ట్రాలు ఎలాంటి విధానాలను అమలు చేస్తున్నాయి, వాటిని ఇతర రాష్ట్రాల్లో ఎలా వినియోగించవచ్చు వంటి అంశాలపై సదస్సులో చర్చించామన్న ఆయన, ఇలాంటి ఉపయోగకరమైన వర్క్ షాపును నిర్వహించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఉ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): మృతుడి కుటుంబానికి సాయం అందించిన ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు ,

గోవిందరావు పేట మండలం బాలాజీ నగర్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన భూక్యా బొంద్యానాయక్ అనారోగ్యంతో ఇటీవలే మరణించారు,

గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు, బొంద్యానాయక్ మరణం బాధాకరమని,ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు, ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు,

సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఉ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు,తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఉ ఫౌండేషన్ సభ్యులు,గ్రామస్థులు ఉన్నారు.

జూరాల టూ నాగార్జున సాగర్.. కృష్ణమ్మ ఉరకలు..

హైదరాబాద్, సెప్టెంబర్ 20: కృష్ణా ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలానికి 2,56,076 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దీంతో ఆరు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.90 అడుగుల నీరున్నది.

కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎగువనున్న జూరాల ప్రాజెక్టుకు 22.21లక్షల క్యూసెక్కుల ఉండగా.. అధికారులు 45 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. అవుట్ ఫ్లో 2,21,266 క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.750 టీఎంసీలు నిల్వ ఉన్నది.

సాగర్ పదిగేట్ల ఎత్తివేత..

నాగార్జున సాగర్‌కు ఎగువ నుంచి వరద కొనసాగుతున్నది. దీంతో డ్యామ్ పది గేట్లను ఎత్తి 1.49లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. సాగర్‌లో ప్రస్తుతం నీటిమట్టం 589.90 అడుగులు ఉండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 310.55 టీఎంసీల నీరున్నది. జలాశయానికి 1.95లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. అదేస్థాయిలో అవుట్ ఫ్లో ఉన్నది.

శ్రీరాంసాగర్‌కు 1.12లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నిజామాబాద్ జిల్లాలో ఉన్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 1.12లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 1.30లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా.. పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతున్నది. గరిష్ఠ నీటిమట్టం 90 టీఎంసీలు కాగా.. జలాశయంలో 89టీఎంసీలు.

అధికారంలోకి వస్తే పాత పెన్షన్ విధానం అమలు : కేజ్రీవాల్

అహ్మదాబాద్, సెప్టెంబర్ 20: గుజరాత్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పాత పెన్షన్ పథకాన్ని (ఓపీఎస్) పునరుద్ధరిస్తామని ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. వడోదరలో ఆయన మాట్లాడుతూ గుజరాత్‌లో ఓపీఎస్ అమలు చేయాలని కోరుతూ చాలా రోజులుగా ప్రభుత్వ ఉద్యోగులు పోరాడుతున్నారని, పంజాబ్‌లో ఓపీఎస్ అమలుకు తమ సీఎం భగవంత్ మాన్ ఆదేశాలు జారీ చేశారని, గుజరాత్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఇక్కడ కూడా ఓపీఎస్ అమలు చేస్తామని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

2004లో పాత పెన్షన్ పథకానికి స్వస్తి చెప్పి నేషనల్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. ఓపీఎస్‌లో ఉద్యోగి చివరి జీతంలో సగం పెన్షన్‌గా అందిస్తారు. ఈ మొత్తం వ్యయం ప్రభుత్వం భరిస్తుంది. ఇక గుజరాత్‌లో తమ ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపడితే మద్యం విధానం యథాతథంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

గుజరాత్ ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం కాంగ్రెస్, బీజేపీలకు లేదని ఆరోపించారు. వడోదర ఎయిర్‌పోర్ట్ వెలుపల మోదీకి అనుకూలంగా నినాదాలు చేయడం పట్ల కేజ్రీవాల్ స్పందిస్తూ కొద్దిమంది తనకు వ్యతిరేకంగా, మోదీకి జైకొట్టడం వల్ల తమ పార్టీకి ఎలాంటి నష్టం చేకూరదని స్పష్టం చేశారు. భగవంత్ మాన్ నాయకత్వంలో పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం పలు విజయాలు సాధించిందని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.

బాసర సరస్వతీ దేవి శరన్న మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఐకే రెడ్డి

నిర్మల్, సెప్టెంబర్ 20 : సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 తేదీ వరకు జరుగనున్న బాసర జ్ఞాన సరస్వతీ దేవి శరన్నవరాత్రుల (దసరా) మహోత్సవాల పోస్టర్‌ను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రిని ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాసర ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

అంతా నా ఇష్టం...! జిల్లా మత్స్యశాఖ అధికారి

- ఇతర రాష్ట్రాల లో ఉద్యోగం చేసుకునే వారికి సంఘంలో సభ్యత్వం
- కనీసం ఓటు హక్కు లేని వారికి సభ్యత్వం
- జిల్లా అధికారికి పిర్యాదు చేసిన గ్రామస్తులు
- అంతా నా ఇష్టం అంటున్న అధికారి
- అధికారి మాటలకు కంగుతిన్న గ్రామస్తులు
- అధికారికి, గ్రామస్తుల మధ్య వాగ్వాదం

ఖమ్మం, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా చింతకాని మండలం వందనం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయదలిచిన మత్స్యశాఖ సహకార సంఘాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్తులు జిల్లా మత్స్య శాఖ అధికారి కి పిర్యాదు చేశారు. జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయులు విచారణకు వచ్చారు ఈ విచారణ లో గ్రామస్తులు మత్స్య సంఘంలో అనర్హులున్నారని స్థానికంగా కనీసం ఓటు హక్కు లేని వారిని సైతం సభ్యులుగా చేర్చారని గ్రామంలో ఉన్నది రెండు కుటుంబాలే అని ఉన్న రెండు కుటుంబాల వ్యక్తులు గా 11 మందిని చూపించారని కనీసం 11 మందిలో ఐదుగురు అర్హత లేని వ్యక్తులేనని కొంతమంది సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసుకుంటూ ఇతర రాష్ట్రాలలో నివసించే వారిని కూడా సంఘం లో సభ్యులుగా చేర్చారని గ్రామంలో చెరువు లే జీవన ఉపాధిగా నివసిస్తున్న వారిని సభ్యులుగా చేర్చుకోకుండా ఎక్కడో ఇతర రాష్ట్రాల్లో నివసించే వారిని సంఘంలో చేర్చుకోవడం తో గ్రామస్తులు సంఘాన్ని నిలుపుదల చేయాలని అక్రమాల కోసమే ఈ సొసైటీ ఏర్పాటు చేస్తున్నారని కనీసం సబ్యులకు పరీక్షలు చెయ్యకుండా ఎలా సొసైటీ ఏర్పాటు కు ఆగికారం తెలుపుతారని గ్రామస్తులు జిల్లా అధికారికి తెలిపారు. విచారణ కు వచ్చిన జిల్లా అధికారి కూడా అంతా నా ఇష్టం అని వ్యతిరేకంగా మాట్లాడుతూ గ్రామస్తుల దగ్గర నుంచి విచారణకు వచ్చాము అని సంతకాలు సేకరిచడంతోపాటు గ్రామస్తుల కు వ్యతిరేకంగా సొసైటీకి అనుకూలంగా మాట్లాడంతో కనీసం విచారణ జరపకుండా గ్రామస్తుల దగ్గర నుంచి సంతకాలు సేకరించడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురిచేసింది. కనీసం సభ్యులు ఎక్కడ వుంటున్నారు వారికి ఓటు హక్కు ఉందా లేదా అని విచారణ చెయ్యకుండా వారికి కనీస పరీక్షలు నిర్వహించకుండా ఈ విధంగా జిల్లా అధికారి మాట్లాడే సరికి జిల్లా అధికారికి, గ్రామస్తుల మధ్య ఉద్రిక్తత ఏర్పడటంతో అధికారికి సొసైటీ వ్యక్తుల నుంచి ముడుపులు ముట్టడంతోనే అధికారి కనీసం విచారణ జరపకుండా గ్రామస్తుల నుంచి సంతకాలు సేకరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేస్తూ వెంటనే సొసైటీ ని నిలుపుదల చెయ్యాలని అలానే జిల్లా అధికారిపై కూడా ఏసీబీ కూడా దర్యాప్తు చెయ్యాలి సొసైటీ నుంచి ముడుపులు ముట్టడంతోనే అధికారి ఈ విధముగా మాట్లాడారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు జిల్లా అధికారి కారును సైతం ఆపే ప్రయత్నం చేశారు. ఈ సొసైటీ ని వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ధర్నాకు దిగడంతో అధికారి అక్కడనుండి జారుకోవడంతో గ్రామస్తులు అవాక్కయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లకావత్ సత్యనారయణ, ఉసికల సురేష్, నాసర్ మియా, తాళ్ళ రమేష్ మరియు గ్రామ ప్రజలు తదితరులు మీడియా కు విన్నవించారు.

దేశ ప్రజలంతా కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు : మంత్రి జగదీష్ రెడ్డి

చౌటుప్పల్, సెప్టెంబర్ 20: దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వం వైపే చూస్తున్నారని, ఇలాంటి నాయకుడే తమ కావాలని ఆకాంక్షిస్తున్నారని విద్యాశాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం వనభోజన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

తెలంగాణలో సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పక్క రాష్ట్రాల ప్రజలు అబ్బుర పడుతున్నారని పేర్కొన్నారు.

ఇలాంటి నాయకుడే తమకు కావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ వస్తేనే తెలంగాణలోని పథకాలు తమ రాష్ట్రాల్లో అమలు అవుతాయని ఆశపడుతున్నారని పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ ఫ్లోరైడ్ రక్కసిని కేవలం ఆరేండ్ల కాలంలోనే రూపుమాపారన్నారు. లక్షల కోట్లతో ఈ ప్రాంతంలో అనేక సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పర చేశారని తెలిపారు.

సీఎం ఆకాంక్ష మేరకు మనందరం నడుచుకుందామని, ఏ పిలుపునిచ్చినా కంకణ బద్ధులమై పని చేద్దామని తెలిపారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, మల్లయ్య యాదవ్, భాస్కర్ రావు, కిషోర్ కుమార్, లింగయ్య, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, టీఆర్ఎస్ మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గిర్కటి నిరంజన్ గౌడ్, యూత్ అధ్యక్షుడు నారెడ్డి అభినందన్ రెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి పువ్వాడ అజయ్

- మంత్రి పువ్వాడ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారీ చేరికలు
- పిఏ రవికిరణ్ సమక్షంలో టిఆర్ఎస్ కేవీలోకి చేరిన ఆటో యూనియన్ కార్మికులు

ఖమ్మం, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం వీడియో 'స్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో పిఏ చిరుమామిళ్ల రవికిరణ్ సమక్షంలో ఆటో యూనియన్ కార్మికులు టిఆర్ఎస్ కార్మిక విభాగంలోకి చేరారు. ఈ సందర్భంగా రవి కిరణ్ మాట్లాడుతూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్మికుల పక్షపాతి అని, మీకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి పాల్వంచ కృష్ణ ఆధ్వర్యంలో తనికెళ్ళ అడ్డాకి చెందిన వారికి మంత్రి పువ్వాడ పిఏ రవి కిరణ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కార్మిక విభాగం చురుకైన పాత్ర పోషించి పువ్వాడ అజయ్ కుమార్ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని రవికిరణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ కార్మికులకు ప్రత్యేకమైన గుర్తింపు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా, నగర ప్రధాన కార్యదర్శి బుర్రీ వినయ్, టీఏటీయు నగర అధ్యక్షులు వేమ సిల్వా రాజు, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ గుప్త, కోశాధికారి జానిమియా, నగర ఉపాధ్యక్షులు సలీం, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, నగర కమిటీ సభ్యులు దేవా, బాలకృష్ణ, మరియు నగర సోషల్ మీడియా కమిటీ సభ్యులు కుక్కల రామకృష్ణ, తనికెళ్ళ అడ్డా ప్రెసిడెంట్ వెంకన్న, మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం జూటా మాట్లాడే పార్టీల మాటలు నమ్మొద్దు : మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 20: ఓట్ల కోసం జూటా మాట్లాడే పార్టీల మాటలు నమ్మొద్దు అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. కొండపాక మండలంలో మంత్రి హరీశ్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఆసరా నూతన పెన్షన్ కార్డులు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒకప్పుడు ట్యాంకర్లతో చెరువులు నింపుకున్న పరిస్థితులు ఉండేవి.

కానీ, నేడు తెలంగాణ రాష్ట్రంలో చెరువులన్నీ నిండు కుండలా మారాయన్నారు. తాగడానికి గుక్కడు నీళ్లు లేక కష్టపడ్డ సిద్దిపేట జిల్లా ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణాలపై ప్రతిపక్షాలు గ్లోబల్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో ఏడాదికి రెండు సార్లు వరి పంట సాగు అవుతుందని పేర్కొన్నారు. నేడు దేశానికి అన్నం పెట్టే స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు.

నాడు ఉపాధి కోసం వలస వెళ్లిన తెలంగాణలో నేడు వలస కూలీలు వచ్చి జీవనోపాధి పొందుతున్నారని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయా అని ప్రశ్నించారు.

తెలంగాణలో అమలవుతున్న ఉచిత సంక్షేమ పథకాలు రద్దు చేయాలని బీజేపీ వాళ్లు అనడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ దవాఖానలల్లోనే మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతాయన్నారు. అనంతరం జప్తి నాచారంలో రూ.50లక్షలతో ఎస్సీ,గౌడ సంఘం భవనాలు మంజూరు చేశారు.

హెడ్ కోటర్ లో 75 వ జాతీయ జెండాను ఆవిష్కరించిన గౌరవ శ్రీ లింగాల రమణారెడ్డి

ములుగు , సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): ఈరోజు వెంకటాపూర్ హెడ్ కోటర్ లో 75 వ జాతీయ జెండాను ఆవిష్కరించిన గౌరవ శ్రీ లింగాల రమణారెడ్డి గారు..

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య హాజరైనారు

జెండా ఆవిష్కరణ అనంతరం గౌరవ శ్రీ లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ ఇది భరతజాతి పుట్టినరోజు బతుకు జీవులకు ఆశలు పుట్టించిన రోజు బానిస సంకెళ్లు వదిలిన రోజు స్వతంత్రం పల్లకి ఎక్కిన రోజు ఎన్నో ప్రాణాలకు ప్రతిఫలం దక్కిన రోజు కష్టాల చీకటిలో తొలిగిన రోజు అధిపత్యాన్ని అణిచిన రోజు స్వేచ్ఛ పథకం ఎగురవేసిన రోజు అని కొనియాడారు అందరికీ 75వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో స్థానిక మేజర్ గ్రామపంచాయతీ గౌరవ శ్రీ మెడబోయిన అశోక్ వెంకటాపూర్ వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి ఉప సర్పంచ్ జంగిల్ సంపత్ స్థానిక ఎంపిటిసి పోశాల అనిత వీరమల్లు కేశవాపూర్ ఎంపీటీసీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు అశోక్ ఎంపిటిసి కుందారపు మధుకర్ నరసాపురం ఎంపిటిసి గోపు స్వప్న వాసుదేవరెడ్డి వెంకటాపూర్ సొసైటీ అధ్యక్షులు కాసర్ల కుమారస్వామి డైరెక్టర్లు మండల రమణారెడ్డి కొప్పుల అనిల్ డైరెక్టర్ మరియు ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ వెంకటాపూర్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర బద్రన్న వెంకటాపూర్ మాజీ సర్పంచ్ సాదా యాదగిరి మైనార్టీ వెంకటాపూర్ మహిళా అధ్యక్షురాలు పూ తి లి అక్క యువజన నాయకులు చీకుర్తి మదన్న ములుగు జిల్లా మైనార్టీ నాయకులు అలీ మియా సీనియర్ నాయకులు భాషా వేణి పోశాలు ఆలయన్ నిరంజన్ జంగిలి మహేందర్ అన్న ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

ఉత్కంఠభరితంగా జరిగిన ఆటో యూనియన్ అధ్యక్ష ఎన్నిక

-ప్రత్యర్థి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పై 5 9 ఓట్ల ఆధిక్యంతో గెలిచిన బత్తుల దేవరాజు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ లో ఆటో యూనియన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి ఉదయం నుండి మూడు గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది ఆటో యూనియన్ సభ్యులు 1039 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అధ్యక్ష పదవికి సం ద్రగిరి శ్రీనివాస్ , బత్తుల దేవరాజు పోటీలోఉన్నారు.అనంతరంఓట్ల లను లెక్కించారు .మొత్తం పోలైన ఓట్లు 1039 సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ కు 491 బత్తుల దేవరాజు కు 545 ఓట్లు బత్తుల దేవరాజు 54 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు .అధ్యక్షుడిగా గెలుపొందిన అనంతరం దేవరాజు మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు సహకారంతో ఆటో కార్మికుల సమస్యల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఆటో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని తనకు ఓటేసిన సభ్యులకు ఎన్నికల అధికారులు ఆజమత్‌అలీ, అంజ త్ పాషా ,బైరగొని చిరంజీవి ,లింగయ్యయాదవ్ ,దేవయ్య, కృష్ణ తో పాటు ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ వెంకటేష్ తొ పాటు పోలీస్ సిబ్బందికి దేవరాజు కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదలకు అండగా నిలిచినా ప్రభుత్వం మన తెలంగాణ : ఎమ్మెల్యే సంద్ర

- అభివృద్ధి,సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తున్న నాయకుడు కేసీఆర్ - ఎమ్మెల్యే సంద్ర
- మేళతాళలతో, కోలాటనృత్యాలతో, బతుకమ్మలతో జననేత ఎమ్మెల్యే సంద్ర కి ఘన స్వాగతం పలికిన గ్రామాల ప్రజలు ప్రజానీకం

ఖమ్మం, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): సత్తుపల్లి మండలం రేగళ్లపాడు, యతలకుంట, చెరుకుపల్లి గ్రామాలలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్లు,ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, పేదింటి అడబిడ్డలకు పెళ్ళి కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటుగా తన సొంత ఖర్చులతో చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య.. ఈ కార్యక్రమానికి విచ్చేసి ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య కి గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే సంద్ర మాట్లాడుతూ....రైతన్నలకు 24 గం.ఉచిత విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ

ఆదివాసీ బిడ్డలకు వారు సాగుచేసుకుని పంటలు పండించుకుంటున్న రైతు సోదరలకు పట్టాదారు పాస్ పుస్తకములను ఇచ్చి వారికి కూడ రైతుబంధు పడేలా చూస్తానన్నారు.

ప్రస్తుతం గిరిజనులకు వున్న 4% రిజర్వేషన్లు 10% పెంచిన కేసీఆర్ అభినవ అంబేద్కర్ మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడినారు.

మన రాష్ట్రంలో జరిగే సంక్షేమ ఫలాలు, అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.

కేంద్ర ప్రభుత్వము ఎన్ని అడ్డంకులు సృష్టించినను మన రాష్ట్రములో జరిగే అభివృద్ధి సంక్షేమ ఫలాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.

కులము లేదు, మతము లేదు పేదరికమైన గీటు రాయిగా పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి కేసీఆర్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

14 రోజుల తర్వాత సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

నల్లగొండ, సెప్టెంబర్ 20: నిడమనూరు మండలం వేంపాడు వద్ద సాగర్ ప్రధాన ఎడమ కాల్వకు ఈ నెల 7న గండి పడడంతో నీటిని వెంటనే నిలిపివేసిన సంగతి తెలిసిందే. గండి పూడ్చివేత పనులను ఎన్నెస్పీ అధికారులు వేగంగా చేపట్టి పూర్తి చేశారు. దీంతో 14 రోజుల తర్వాత మంగళవారం ఎడమ కాల్వకు నీటి విడుదలను పునరుద్ధరించారు. ఎడమ కాల్వ జలవిద్యుత్ కేంద్రం ద్వారా 2వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. గండి పూడ్చివేతను పరిశీలిస్తూ వారం రోజుల్లో పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తామని ఎన్నెస్పీ సీఈ శ్రీకాంతరావు తెలిపారు.

వేంపాడు వద్ద ఎడమ కాల్వ పనులను మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు నోముల భగత్, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్ కలిసి పరిశీలించారు. గండి పూడ్చివేతకు చేపట్టిన వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎన్నెస్పీ అధికారులకు మంత్రి జగదీష్ రెడ్డి సూచించారు.

పోడు భూములకు శాశ్వత పరిష్కారం

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 20 (నేటినిజం ప్రతినిధి) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం నందు శనివారం పోడు భూముల జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ మాట్లాడుతూ...

పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం...

పోడు పట్టాలకు జీవో విడుదల చేసిన ప్రభుత్వం

రాష్ట్రవ్యాప్తంగా ఎంతో కాలంగా ఫారెస్ట్ అధికారులకు పోడు రైతులకు వివాదం రావణకాష్ఠంగా రగులుతున్న నేపథ్యంలో, పోడు రైతుల కష్టాలు చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్, వెంటనే స్పందించి పోడు సాగు చేసుకుంటున్నా రైతులందరికీ పట్టాలు మంజూరు చేస్తామని జీవో నెంబర్ 140 విడుదల చేయడంపై...

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యురాలు

బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్

పోడు భూముల సమస్య పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అనుసరించి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేసిందన్నారు. అందులో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టాలన్నారు, జిల్లాల అడవి సంపదను సంరక్షించుకోవడంతో పాటు అర్హులైన పోడు సాగుదారులకు పట్టాల అందరికీ హక్కు కల్పించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, భద్రాద్రి కొత్తగూడెం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విఫ్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్, భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు, జిల్లా జాయింట్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, జిల్లా ఫారెస్ట్ అధికారి డిఎఫ్ వో రంజిత్ నాయక్, జిల్లా ఉన్నతాధికారులు పలు శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భార్యమీద అనుమానంతో సైకోలా మారిన భర్త.. ఇద్దరు పిల్లలను కెనాల్‌లో తోసి చంపేశాడు!

అమరావతి, సెప్టెంబర్ 20: ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో దారుణం జరిగింది. భార్యమీద కోపంతో పిల్లలను కెనాల్‌లో పడేసి హతమార్చాడో తండ్రి. ఈ దారుణం తాడేపల్లి మండలంలో జరిగింది. భార్య మీద అనుమానంతో సైకోలా మారిపోయాడు వెంకటేశ్వరరావు. ముక్కు పచ్చాలరాని తన పిల్లలను కుంచనపల్లిలోని బకింగ్‌హాం కెనాల్‌లో పడేశాడు.

అయితే.. తమ పిల్లలు జోష్ణ (6) షణ్ముఖ వర్మ (4) నిన్నటి నుంచి కనిపించడం లేదని పెద్దకాకాని పోలీస్ స్టేషన్లో తల్లి ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో తండ్రే పిల్లలను చంపేసినట్టు వారి ఎంక్వైరీలో వెల్లడయ్యింది. గజ ఈతగాళ్ల సహాయంతో బకింగ్ హామ్ కెనాల్ లో సెర్చ్ చేయగా.. ఇద్దరి చిన్నారుల మృతదేహాలు దొరికాయి. దీనిపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ప్రకృతి పండుగకు స్వాగతం పలికిన అల్ఫోర్స్

కరీంనగర్, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ప్రకృతి పులకరించే, ఆరాదించే పండుగ బతుకమ్మ పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి . నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాలలో వైభవోపేతంగా పండుగ వాతవర్ణాన్ని మైమరిపించే విధంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ చిట్టి బతుకమ్మ ఉత్సవ్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . ప్రారంభానికి ముందు శాస్త్రోక్తంగా పాఠశాల ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు సంస్కృతి సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని అదే విధంగా ఉత్తమంగా వ్యవహరించాలని చెప్పారు . బొడ్డమ్మ ఆరంభం నాటి నుండి మహాఅష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్టు వివిధ రకాల జానపద గేయాలు , ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని వివరించారు. ఊరూ వాడా తేడా లేదనుకుండ రెట్టింపు ఉత్సాహంతో పండుగను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని సమజాంలో ఐక్యత , అనురాగం చాలా వెల్లివిరిస్తుందని చెప్పారు . ఎనిమిది రోజుల బతుకమ్మ వివిధ రకాల ప్రసాదాలతో ఆరాధించి అమ్మ వారి ఆశీస్సులను అధికంగా ఉండేలా చేస్తారని తెలిపారు . ప్రత్యేకంగా అమ్మవారి శరనవరాత్రోవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమనిష్టాలతో కఠినంగా ఉపవాసాలను పాటించి పూజా కైంకర్యాలను నిర్వహిస్తారని అన్నారు. అమ్మవారిని పది రోజులలో పది అవతారాలలో సుందరంగా అలంకరించి అమ్మవారిని సపరివారంగా సుహాసినిలందరు సుందరంగా ప్రతిష్టావనకు నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మా ఊరి బతుకమ్మ బంగారు బతుకమ్మ , చిట్టి బతుకమ్మ వచ్చావమ్మ చూడమ్మ , జాతరపోదాం దసరా జాతర పోదాం నృత్యాలు చాలా ఆకర్షించాయి . ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం అంభరానంటింది . శమి పూజా , వాహన పూజ , ఆయుధ పూజ , రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు . సుమారు

ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి గౌరీమాత కృపను పొందుతారని చెప్పారు . బతకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీమాతను గుమ్మడి పూలతో తయారు చేసి ఆ అమ్మవారి కృపను వారి పరివారానికి నిలుపుకుంటారని తెలిపారు. బతుకమ్మ పండుగ ద్వారా ప్రేమ ఆశిర్వచనానికి అట్టాహాసంగా శ్రీలలిస సహస్రనామ పారాయణ ద్వారా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం పాఠశాలలో బతుకమ్మ విశిష్టతను తెలియజేయడానికై ఉత్సాహాన్ని రెట్టింపు చేయడానికై వేడుకగా బతుకమ్మ ఉత్సవాన్ని ముందస్తుగా 200 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు . అదే విధంగా సుమారు 500 పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి ఆనందాన్ని కొలాట ద్వారా ప్రదర్శించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు .

ప్రీమియం ట్రాన్స్‌మిషన్ పరిశ్రమల గేర్ విభాగంలో 4 కొత్త ఉత్పత్తులు

హైదరాబాద్, సెప్టెంబర్ 20: పారిశ్రామిక గేర్‌బాక్స్ తయారీ రంగంలో అగ్రగామిగా పేరొందిన ప్రీమియం ట్రాన్స్‌మిషన్ ఈరోజు పారిశ్రామిక గేర్ విభాగంలో తన కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఉత్పత్తులలో ఓఎ ఇన్‌లైన్ వర్టికల్ అజిటేటర్ గేర్డ్ మోటార్, స్మార్ట్ మాడ్యులర్ బెవెల్ హెలికల్ గేర్‌బాక్స్, ఖీఅ కూలింగ్ టవర్, ఖూఆూ ఫ్లూయిడ్ కప్లింగ్ ఉన్నాయి. ఈ కొత్త ఉత్పత్తులు అప్లికేషన్, నాణ్యత మరియు భద్రతకు అత్యంత శ్రద్ధతో రూపొందించబడ్డాయి. ప్రీమియం ట్రాన్స్‌మిషన్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు చేస్తుందని నమ్ముతుంది. ఈ కొత్త ఉత్పత్తులు దీనికి మినహాయింపు కాదు. ఈ ఉత్పత్తులు చమురు, గ్యాస్, ఉక్కు వంటి అనేక రకాల పరిశ్రమలకు సేవలు అందిస్తాయి. సిమెంట్, ఆహారం, పానీయాలు, విద్యుత్తు, వస్త్రాలకు వస్తు నిర్వహణ మొదలైనవి. కరణ్ థాపర్-చైర్మన్ ప్రీమియం ట్రాన్స్‌మిషన్ ప్రైవేట్. లిమిటెడ్, బోర్డు సభ్యులు నీరజ్ బిసారియా-మేనేజింగ్ డైరెక్టర్ , సీఈఓ ప్రీమియం ట్రాన్స్‌మిషన్ ప్రైవేట్ లిమిటెడ్ ను ప్రారంభించిన సమయంలో ఇతర ప్రముఖులతో పాటు వారి ఉనికిని ఈ సందర్భంగా అలంకరించింది. ప్రీమియం గ్రూప్ భారతదేశంలో 4 అత్యాధునిక తయారీ యూనిట్లను కలిగి ఉంది, ఒకటి జర్మనీలో కొత్తగా ఏర్పడిన అనుబంధ ప్రీమియం మోషన్, ఇది స్థిరమైన ఇంధన విభాగాన్ని అందిస్తుంది. అర్హత కలిగిన ఇంజనీర్ల బృందంతో ప్రీమియం సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషిస్తోంది. గ్లోబల్ ఇంజనీరింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తులను నిర్మించడంపై బృందం దృష్టి సారిస్తుంది. ఈ ఉత్పత్తులు అసమానమైన సామర్థ్యం, ??నిర్వహణ సౌలభ్యం, మెరుగైన మెకానికల్ రేటింగ్, మాడ్యులర్ నిర్మాణం, మెరుగైన థర్మల్ రేటింగ్, కఠినమైన డిజైన్, విశ్వసనీయత మరియు స్థిరత్వం వంటి ఫీచర్లను కలిగి ఉన్నాయి. ఈ సందర్భంగా కరణ్ థాపర్ మాట్లాడుతూ "తయారీ రంగంలో వేగంగా మారుతున్న ల్యాండ్‌స్కేప్‌తో అత్యంత సమర్థవంతమైన ఉత్పత్తుల అవసరం నానాటికీ పెరుగుతోంది. మెకానికల్ పవర్ ట్రాన్స్‌మిషన్ పరిశ్రమకు విలువను జోడించడానికి ప్రీమియం ట్రాన్స్‌మిషన్ నిరంతరం అభివృద్ధి చెందుతోంది. అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలు మరియు పట్టణీకరణ వేగంగా మారడంతో భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే భవిష్యత్తులో మేము తయారీ కేంద్రంగా మాత్రమే కాకుండా పరిశ్రమల కోసం వ్యాపార దృష్టాంతాన్ని కూడా రూపొందిస్తాము.

పెద్దపల్లి జిల్లాలో విషాదం.. రైలు ఢీకొని ముగ్గురు కార్మికులు మృతి

కరీంనగర్, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కొత్తపల్లిలో విషాదం నెలకొంది. రైలు ఢీకొని ముగ్గురు కార్మికులు మృతి చెందారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్ కార్మికులను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరి కొంతమంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. హుస్సేన్‌మియా వాగు వద్ద ట్రాక్ మరమ్మతులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే పోలీసులు నిర్ధారించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

వైద్యశాఖలో 40వేల పోస్టులను భర్తీ చేస్తాం.. సీఎం జగన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20: వైద్యశాఖలో 40వేల పోస్టులను భర్తీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ త్వరలో మరో 5వేల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. రూ. 12,268కోట్లతో మెడికల్ కాలేజీల్లోనూ నాడు-నేడు చేయిస్తామన్నారు.

17కొత్త మెడికల్ కాలేజీలను తీసుకొస్తున్నామన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను తీసుకొస్తున్నామన్నారు. ఐదు ఊళ్లకు ఒక డాక్టర్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నెలకు రెండు మూడు సార్లు ఒక గ్రామానికి వెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు సంస్కృతి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి : అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ప్రతి విద్యార్థి కి సాంస్కృతిక కార్యక్రమాల చాలా అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు .మంగళవారం కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల వారి ఆధ్వర్యం లో ఆకాశమే హద్దుగాఅల్ఫోర్స్ ఖుషీ పేరుతో నిర్వహించినటువంటి సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు . నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని మరియు అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు . మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్టమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు . విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని మరియు ప్రోత్సాహకాలను అందిస్తున్నామని తెలియజేశారు . విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు . 2020 మరియు 2021 కరొనా మహమ్మారి వలన తీవ్ర నష్టం జరిగినదని మరియు విద్యార్థులు ఎంతో కోల్పోయారని విచారం వ్యక్తం చేసారు . కాని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ప్రణాళికబద్ధంగా విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి ప్రతిభను సృజనాత్మకతను వెలికితీయడానికై తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు కృషి చేసారని మరియు వారికి కావలసినటువంటి వనరులను కల్పించి అద్భుతాలు సృష్టించామని తెలిపారు . అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి జనని జనని ఛలో .ఛలో వచ్చిందమ్మా ఆనందం తెచ్చిందమ్మ స్నేహితుడా ...

ఓ స్నేహితుడా ఓయ్ బాటసారి చూద్దామా మన వేడుకలను చాలా ఆకర్షించాయి . విద్యార్థులు చేపట్టినటువంటి నవ్వుతో జబర్దస్త్ కార్యక్రమం కడుపారా నవ్వింపజేసింది . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం , తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

భారత ప్రీమియం బేబీ స్కిన్ కేర్ మార్కెట్‌లో తన ముద్రను విస్తరిస్తున్న సనోసన్ - జర్మనీ ప్రీమియం బేబీ స్కిన్ కేర్ బ్రాండ్‌లో తయారీ

న్యూఢిల్లీ, 20 సెప్టెంబర్ 2022: సనోసన్, మేడ్ ఇన్ జర్మనీ ప్రీమియం బేబీ స్కిన్ కేర్ బ్రాండ్, దక్షిణ భారతదేశం, పశ్చిమ భారతదేశం, ఉత్తర భారతదేశం, తూర్పు భారతదేశంలోని అనేక ఇతర టైర్-ఎ-ఎక్రీ నగరాల్లోని ప్రధాన మార్కెట్‌లను విజయవంతంగా స్వాధీనం చేసుకుంది. భారతదేశంలోని ప్రముఖ స్కిన్‌కేర్ కంపెనీలలో ఒకటైన గ్లోడెర్మా ప్రారంభించిన ఈ బ్రాండ్ పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా భారీగా విస్తరిస్తోంది. ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చండీగఢ్, సూరత్ వంటి పెద్ద నగరాల నుండి దీనికి ప్రశంసనీయమైన స్పందన వస్తోంది. తేజ్‌పూర్, ఖాండ్వా, ఉజ్జయిని వంటి చిన్న నగరాల్లో ఇది సమానంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది. దాని ప్రభావశీల మార్కెటింగ్ డ్రైవ్‌కు ధన్యవాదాలు, ఇది ప్రభావశీలుల నుంచి ఆమోదాలు, ఉత్పత్తి నియామకాలను కలిగి ఉంటుంది. ఇంకా, బ్రాండ్ మార్కెట్ లీడర్‌గా ఎదగడానికి దాని ప్రయత్నంలో పునఃస్థాపన చొరవను చేపట్టింది. శిశువు యొక్క సున్నితమైన చర్మానికి సహజంగానే సున్నితమైన రక్షణను అందించడానికి, పాల ప్రోటీన్లు మరియు ఆర్గానిక్ ఆలివ్ ఆయిల్‌తో కలిపిన దాని సహజ పదార్థాల-ఆధారిత ఉత్పత్తుల గురించి వినియోగదారుల అవగాహనను వ్యాప్తి చేస్తోంది. వారి కేటగిరీలో అత్యుత్తమమైనందున, కంపెనీ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులు కూడా ఎక్కువగా సూచిస్తున్నారు. గ్లోడెర్మా డైరెక్టర్- సేల్స్ డ మార్కెటింగ్ రాజేంద్ర మెహతాసైద్, "మా ఉత్పత్తులు దేశంలోని అగ్రశ్రేణి వైద్యులచే సూచించబడతాయి. వారు సనోసన్‌బేబీ ఉత్పత్తుల ప్రయోజనాలకు సంబంధించి చాలా సానుకూల అభిప్రాయాన్ని పంచుకున్నారు. అంతే కాకుండా మేము తల్లులలో అవగాహన పెంచుతున్నాము. మేము సోషల్ మీడియాను బలంగా విశ్వసిస్తాము. యుగం, మేము మా ఉత్పత్తుల గురించి అవగాహన పెంచుకోవడానికి వివిధ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నాము. సనోసన్ ఉత్పత్తి శ్రేణితో తల్లులు తమ పిల్లలకు ఉత్తమమైన చర్మ సంరక్షణను అందించాలని మేము కోరుకుంటున్నాము." "తత్ఫలితంగా, ఈ రెండు ప్రత్యేకమైన వ్యూహాలు. మా ప్రత్యేకమైన ఉత్పత్తి శ్రేణి రెండింటి నేపథ్యంలో సనోసన్ నెమ్మదిగా భారతీయ తల్లుల ఎంపికగా మారుతోంది. మేము ఇప్పటికే సనోసన్ ఉత్పత్తులను పాన్-ఇండియాలో ప్రారంభించాము. దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్‌ల నుండి అసాధారణమైన స్పందనను పొందాము. మేము రాబోయే నెలల్లో సనోసన్ ఉత్పత్తులు చాలా వేగంగా పెరుగుతాయని ఆశిస్తున్నాను'' అని మెహతా జోడించారు. సనోసన్ బేబీ బాత్, షాంపూ, సనోసన్ బేబీ కేర్ లోషన్, సనోసన్ బేబీ కేర్ క్రీమ్, సనోసన్ బేబీ కేర్ సోప్‌తో సహా దాని ప్రత్యేకమైన సహజ-పదార్థాల-ఆధారిత ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో, ప్రతి సనోసన్ ఉత్పత్తి ప్రత్యేకంగా పిల్లల కోసం అభివృద్ధి చేసిన పదార్థాల కలయికను కలిగి ఉంటుంది. అన్ని సనోసన్ ఉత్పత్తులు వైద్యపరంగా పరీక్షించబడ్డాయి మరియు జర్మనీలో అధిక స్థాయి శ్రద్ధ, బాధ్యతతో ఉత్పత్తి చేయబడతాయి. ఆర్గానిక్ ఆలివ్ ఆయిల్, మిల్క్ ప్రోటీన్స్ వంటి సహజ పదార్థాలు వాటి రక్షణ, ఓదార్పు లక్షణాలతో ప్రీమియం సనోసన్ బేబీ స్కిన్ కేర్ ఉత్పత్తులకు ఆధారం.

సాగునీటి ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలి : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, సెప్టెంబర్ 20: వనపర్తి జిల్లాలో అమలవుతున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువల పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో చెరువులు, కాలువల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పుష్కలంగా నీటి వనరుల లభ్యత ఉంది. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆయన తెలిపారు.

జిల్లాలో అమలవుతున్న ప్రాజెక్టుల పనులు, చెరువులు, కాలువల పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి పనుల పురోగతి వివరాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు.

ఎట్టి పరిస్థితుల్లో జాప్యం లేకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ సత్యశీలారెడ్డి, ఈఈ మధుసూధన్, డీఈలు, తదితరులు పాల్గొన్నారు.

సర్వోజాన్ అబ్రహంతో భాగస్వామ్యం చేసుకుంది

హైదరాబాద్, సెప్టెంబర్ 20: : సర్వోస్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా,ప్రముఖ భారతీయ నటుడు జాన్ అబ్రహం ఇటీవల ముంబైలో జరిగిన వేడుకలో మోటార్‌బైక్‌ల కోసం ప్రత్యేకంగా ఇంజినీరింగ్ చేసిన లూబ్రికెంట్, సర్వో4u ఎక్స్ట్రాను ప్రవేశపెట్టడంజరిగింది. "మన దేశానికి ఒక గొప్ప రేపటికి శక్తినిచ్చే అత్యుత్తమ బ్రాండ్‌లైన ఇండియన్ ఆయిల్ మరియు సర్వోతో భాగస్వామ్యం చేసుకున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మేము కలిసి దేశంలోని ప్రతి బైక్ వినియోగదారునికి సర్వోను పూర్తిగా చేర్చగలమని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను, అని మిస్టర్ జాన్ అబ్రహం అన్నారు. దాని కోర్ వద్ద అధునాతన 3ఖ (పెర్ఫార్మెన్స్, పవర్, ప్రొటెక్షన్) టెక్ ఫార్ములా, సుపీరియర్ ఇంధన ఆర్థిక వ్యవస్థ మరియు 6000 కిమీల వరకు ఎక్కువ డ్రెయిన్ విరామంతో,కొత్తగా ప్రారంభించబడిన సర్వో4u ఎక్స్ట్రాఅనేది మోషన్ ప్రతిపాదనలో నిజంగా ఇన్నోవేషన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ ఎస్ఎం వైద్య ఇండియన్ ఆయిల్ చైర్మన్, ఇలా అన్నారు,

"మిలియన్ల కొద్దీ భారతీయుల హృదయాల్లో సర్వోప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది మరియు ఈ స్వదేశీయంగా అభివృద్ధి చెందిన బ్రాండ్‌కు ప్రాతినిధ్యం వహించడానికి జాన్ అబ్రహం మాకు ప్రత్యేక ఎంపిక. నిజమైన మార్కెట్ లీడర్‌గా ముందుకు దూసుకెళ్తున్న సర్వోతోభాగస్వామ్యం కావటం నాకు సంతోషంగా ఉంది,పర్యావరణ అనుకూలంగా మరియు సుస్థిరమైన లూబ్రికేటింగ్ ఆయిల్‌తో మారుతున్న మార్కెట్ డైనమిక్స్‌తో వేగాన్ని కొనసాగించింది, ఇది భారతదేశం పచ్చని భవిష్యత్తు వైపు పయనించడానికి సహాయం చేస్తుంది. 2046 నాటికి ఇండియన్ ఆయిల్ యొక్క నికర జీరో ఉద్గార లక్ష్యానికి అనుగుణంగా, శక్తి-సమర్థవంతమైన, బయో-డిగ్రేడబుల్, లాంగ్ డ్రెయిన్ మరియు సింథటిక్ లూబ్రికెంట్‌లతో సర్వోసాంకేతిక మార్పులకు మార్గదర్శకత్వం వహిస్తుంది.

స్థల కాగితాలు అప్పగించండి

ఖమ్మం, సెప్టెంబర్ 20(నేటినిజం ప్రతినిధి): ఖమ్మంజిల్లా వైరా నుండి కొణిజర్ల వెళ్లే రోడ్డు మార్గ మధ్యలో హైదరాబాద్ కి చెందిన ఖాజా వీర వెంకట సుబ్రహ్మణ్యం, తండ్రి -: చాముండేశ్వరావు, కె పి హెచ్ బి, కూకట్ పల్లి, హైదరాబాద్, వీరికి సంబందించిన విలువైన స్థల కాగితాల కవర్ వైరా నుండి ఖమ్మం కు వెళ్లే దారి క్రమంలో పోయినది. అట్టి స్థల కాగితాల కవర్ ఎవరికైనా దొరికినచో ఈ నెంబర్ కి 7702838787, సమాచారం ఇవ్వగలరని బాధితుడు ఖాజా వీర వెంకట సుబ్రహ్మణ్యం, వేడుకుంటున్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. T.S. Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com